ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H/VJ 37

జగిత్యాలలో 17-1-74 న
నూతన థియేటర్ అన్నపూర్ణ
ప్రారంభోత్సవ సందర్భములో మా హృదయపూర్వక శుభాకాంక్షలు
జి. లక్ష్మణరావు,
సేల్స్‌టాక్సు & ఇన్‌కమ్‌టాక్సు ప్రాక్టీషనర్. మరియు
L. I. C. ఏజెంటు. జగిత్యాల.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 14
సంచిక 194

విజయవాడ, జనవరి 16, 1974 బుధవారం

4 పేజీలు
18 పైసలు

January 15 paper holiday
ఉదయం
123074

★★★ Telephones 74012 743 43

శ్రీ రామా రూరల్ కళాశాల,
గురుకులము — చిలుమూరు — గుంటూరు జిల్లా
స్థాపితం : 6-6-1949
కళాశాల సెలవలు 16-1-74 నుండి 21-1-74 వరకు పొడిగింపబడినవి. ది. 22-1-74 మంగళ వారం నుండి కళాశాల తిరిగి పనిచేయును.
ప్రిన్సిపాల్.

విజయవాడవద్ద థర్మల్ విద్యుత్కేంద్రానికి రెండు కోట్లు కేటాయింపు

రాష్ట్రప్రభుత్వాధికారులతో చర్చల పిదప మంత్రి శ్రీ రాజారామ్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు విజయవాడ వద్ద సూపర్ థర్మల్ విద్యుత్కేంద్రాన్ని నిర్మించే కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించే నిమిత్తం రెండు కోట్ల రూపాయలను కేటాయించింది.

ఈ థర్మల్ విద్యుత్కేంద్రానికి మొత్తం 80 కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని అంచనావేస్తున్నారు. దీని నిర్మాణం పూర్తి అయినప్పుడు 400 మెగావాట్ల విద్యుత్శక్తి ఉత్పత్తి కాగలదని భావిస్తున్నారు.

ఈ విషయాన్ని నేడిక్కడ విద్యుత్శక్తి శాఖ మంత్రి శ్రీ టి. రాజారామ్ విలేకరులకు, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఏర్పాటు చేసిన ప్రభుత్వోద్యోగులు, ఎలక్ట్రిసిటీబోర్డు అధికారుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయాన్ని తీసికొన్నట్లు తెలియజేశారు.

రాష్ట్రంలోని విద్యుత్శక్తి సరఫరా పరిస్థితిని సమీక్షించిన తర్వాత విద్యుత్శక్తి పనరను పెంపొందించడానికి అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో అమలుపరిచే నిమిత్తం కేంద్రం మంజూరుచేసిన ప్రాజెక్టులను శీఘ్రగతిన పూర్తిచేయడానికి కొన్ని ముందు జాగ్రత్తలను తీసికొనాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు శ్రీ రాజారామ్ ప్రకటించారు.

ఈ విధమైన ముందు జాగ్రత్తలలో విజయవాడ విద్యుత్కేంద్రానికి నిధుల మంజూరు ఒక భాగమని ఆయన పేర్కొన్నారు.

అయిదవ ప్రణాళికా కాలంలో పూర్తి చేయడానికి మరి మూడు పథకాలు కేంద్రం మంజూరుచేసిందని శ్రీ రాజారామ్ చెప్పారు. అవి: 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి నాగార్జునసాగర్ స్టోరేజ్ పంపింగ్ పథకం. ఎగువ సీలేరు జల విద్యుత్ ప్రాజెక్టు విస్తరణ పథకం. 200 మెగావాట్ల ఉత్పత్తి శక్తిగల కొత్తగూడెం ప్రాజెక్టు నాగావళి అని ఆయన వివరించారు.

ఈ పథకాలు పూర్తి అయిన తరువాత రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి. 1500 మెగావాట్ల విద్యుత్ అవసరముండగా 1680 మెగావాట్లకు పెరుగుతుందని అంచనావేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ పథకాల పూర్తికి రూపాయలు సరిపడగా వుంటే 800 కోట్ల రూపాయలు వ్యయంఅవుతుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఉత్పత్తిశక్తి 675 మెగావాట్లని ఆయన తెలియజేశారు.

ఫిబ్రవరి నెల చివరకు కొత్తగూడెం మూడవ దశలోని రెండవ యూనిట్ పని చేయడం ప్రారంభించడంతో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి మరింత పెరుగుతుందని మంత్రి చెప్పారు. ఆ యూనిట్‌లో 110 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు.

గుప్త ధనం పట్టివేతకు చర్యలు

కేంద్ర మంత్రి వివరణ

మద్రాసు, జనవరి 15— దేశంలోని గుప్త ధనాన్ని వెలికితీయడానికి దీక్షయుత కృషి జరుపుతున్నట్లు నిన్న ఇక్కడి కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ తెలియజేశారు.

ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఎంత వరకు సవరమైనవో కాలమే చెప్పగలదని, కాని, దాడులు చేయడంద్వారా తగిన వాతావరణాన్ని సృష్టించడం జరిగిందని, దర్యాప్తు నిర్వహణ వ్యవస్థను పటిష్ఠం చేయడం, చట్టంలోని లోపాలను తొలగించడం సాధ్యపడిందని శ్రీ గణేష్ స్పష్టీకరించారు.

విదేశీ మారకద్రవ్యం విదంరనలు కూడా ఈ లక్ష్యాన్ని నిర్వహించడానికి దోహదం కాగలదని ఆయన అన్నారు.

ఇండియా, ఇరాన్ వాణిజ్య ఒప్పందాలు

న్యూఢిల్లీ, జనవరి 15— పెట్రోలు, మానవ శక్తి కర్మాగారాలతోపాటు పెక్కు రంగాలలో వాణిజ్యం, తోడ్పాటును సంబంధించిన ఒప్పందాలపై రేపు ఇండియా, ఇరాన్ సంతకాలు చేసే అవకాశాలున్నాయి.

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్‌తో నేటి ఉదయం ఇక్కడ రెండున్నర గంటలకు పైగా సమావేశం జరిపిన పిమ్మట ఇరాన్ ఆర్థిక మంత్రి శ్రీ అన్సారీ పై విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు.

శ్రీ రఘురామయ్య

న్యూఢిల్లీ, జనవరి 15— కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య జనవరి 17 వ తేదీ ఉదయం ఢిల్లీ నుంచి విమానంలో బయలుదేరి హైదరాబాద్ వెళతారు. ఆయన హైదరాబాద్‌లో మూడు రోజులు గడిపిన తర్వాత 19 వ తేదీ రాత్రి అక్కడి నుంచి విమానంలో బొంబాయి వెళతారు.

80 వ నెంబరు వరకు నూలు ధరపై కంట్రోలు ఉపసంహరణ

న్యూఢిల్లీ, జనవరి 15— 80 వ నెంబరు వరకు నూలు వంపకం, ధరపై కంట్రోలు ఉపసంహరణకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది

ఆ పైనెంబర్ల గ్రూపుల ఉత్పత్తిపై కంట్రోలు ఉపసంహరణకూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిఫారసు చేసిన సందర్భాలు, కాంపెటెంట్ హౌస్‌టేలకు, కార్పొరేషన్లకు, చేనేత కార్మికులతోకూడిన ఇతర సంస్థలకు అవసరమైన నూలును మిల్లులనుంచి కేటాయించడానికి చెక్ పైలట్ కమిషనర్ తన అధికారాలను ఉపయోగిస్తారని నిన్న చేసిన అధికార ప్రకటనలో తెలియజేశారు.

చక్కెర కార్మికులకు తాత్కాలిక సహాయం

చెల్లించాలని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సలహా

న్యూఢిల్లీ, జనవరి 15— చక్కెర పరిశ్రమ కార్మికులకు ఇటీవల ఇక్కడ కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి, 28 22నుంచి 37 30 రూపాయలమేరకు తాత్కాలిక సహాయం, ఇదికాక రిటైనింగ్ అలవెన్సు చెల్లించేట్లు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు, అన్ని కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం సలహా యిచ్చింది.

కొత్త వేతన విధానం అమలులోకి వచ్చే వర్యంతం, 1973 నవంబరు ఒకటి నుంచి 1974 జూన్ 30 వరకు తాత్కాలిక సహాయం కార్మికులకు లభిస్తుంది

నైపుణ్యంగల "బి" ఆపరేటివ్ తరగతి వరకు కార్మికులకు, గుమాస్తాలకు (పునర్వ్యవస్థీకరించబడి ప్రాథమిక వేతనం 150 లోపు పొందేవారు) తమిళనాడులో 24 22 రూపాయలు, ఉత్తరప్రదేశ్ తప్ప మిగతా అన్ని రాష్ట్రాలలో 33 22 రూపాయలు చెల్లించవలసి వుంది ఇతర కార్మికులకు తమిళనాడులో 32 30, ఉత్తరప్రదేశ్‌తప్ప మిగతా అన్ని రాష్ట్రాలలో 37.50 రూపాయలు చెల్లించాలి

కొత్త వేతన విధానం అమలులోకి వచ్చేవరకు గత నీరుమరో లభించిన ప్రాథమిక వేతనం, కరువు భత్యంతో 83% కాలం రిటైనింగ్ అలవెన్సుగా అన్ని ఫ్యాక్టరీలు చెల్లించేలాగు కూడా ఒప్పందం కుదిరింది.

మంత్రి శ్రీ రఘునాథరెడ్డి చర్చల కొనసాగింపు

ఎల్. ఐ. సి. లో వివాదం పరిష్కారానికై

న్యూఢిల్లీ, జనవరి 15— జీవిత బీమా సంస్థలో మామూలు ఎదిస్థితి పునరుద్ధరించడం తన ప్రధాన లక్ష్యమని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడు యు. ఎన్. ఐ విలేకరులతో మాట్లాడుతూ చెప్పాడు. జీవిత బీమా సంస్థలో ఏర్పడిన పాక్షికపు లాకౌట్ ఎత్తివేయించడానికి పరిస్థితి కనుగొనేందుకు శ్రీ రఘునాథరెడ్డి తన ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

కార్పొరేషన్‌లో మామూలు పని సమస్య మంచి ఉద్యోగుల కోర్కెల విషయం విడదీయడానికి తాను ప్రయత్నిస్తున్నట్లు మంత్రిచెప్పారు. మామూలు పరిస్థితి కార్పొరేషన్ మామూలుగా పని చేయడం ప్రారంభిస్తే, కోర్కెల విషయంపై మరింత సహృద్భావ వాతావరణంలో చర్చలు కొనసాగించవచ్చునని శ్రీ రెడ్డి చెప్పారు.

మామూలు పరిస్థితి పునరుద్ధరణకు ఇంతవరకు తాను సాధించిన పురోగతి గురించి తెలియచేయడానికి శ్రీ రెడ్డి నిరాకరించారు. అయితే, కార్పొరేషన్ యాజమాన్యంతోను, వివిధ ఉద్యోగుల సంఘాలతోను చర్చలు కొనసాగిస్తున్నట్లు ఆయన చెప్పాడు.

ఉద్యోగుల సమ్మె కొనసాగింపు

ఆల్ ఇండియా నేషనల్ కార్యాలయాలలో లాకౌట్ ప్రకటించినందుకు నిరసనగా లాకౌట్ కిందకు రాని మూడవ, నాల్గవ సమ్మె జరిగింది.

తరగతి ఉద్యోగులు నాలుగవరోజు సడుకూడా సమ్మె కొనసాగిస్తున్నారు

జోనల్ ఆఫీసు వద్ద కొన్ని ప్రాంతీల వద్ద యాజమాన్యం నేడు గట్టి పోలీసుందోబస్తు ఏర్పాటు చేసింది

ధనం వసూలుచేసే కేంద్రాలు మామూలుగానే పనిచేస్తున్నాయని. ఇంతవరకు అవాంఛనీయ సంఘటన జరిగినట్లు సమాచారం ఏదీ అందలేదని కార్పొరేషన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

తమ తమ కార్యాలయాల ఎదుట సమ్మె చేస్తున్న ఉద్యోగులు ప్రదర్శనలు జరిపి నినాదాలు చేశారు.

పాట్నాలో 7800 మంది అధ్యాపకుల సమ్మె

పాట్నా, జనవరి 15— యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ సిఫారసుల మేరకు వేతనాల స్కేళ్ళు అమలుపరచాలని కోరుతూ దాదాపు 7 800 మంది యూనివర్శిటీ, కళాశాలల అధ్యాపకులు నేడు ఒక రోజు సమ్మె చేశారు.

యూనివర్శిటీ అధ్యాపకుల సంఘాల అధినాయకత్వ సమ్మెకు విజ్ఞప్తి మేరకు ఈ సమ్మె జరిగింది.

రాష్ట్ర మంత్రులుగా ప్రమాణస్వీకారంచేస్తున్న శ్రీయుతులు చనుమోలు వెంకటరావు, మండలి వెంకటకృష్ణారావు, ఛాట్టం శ్రీరామమూర్తి

ఆరోగ్యశాఖ డైరెక్టర్, అదనపు డైరెక్టర్లకు సెలవుపెట్టాలని ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15— వెను వెంటనే సెలవు పెట్టవలసిందిగా ప్రభుత్వం రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖల డైరెక్టర్ డాక్టర్ కె. రమేష్‌రాయ్‌కు, అదనపు డైరెక్టర్ డాక్టర్ రామచంద్రరావుకు ఉత్తర్వు లిచ్చినట్లు నేటి రాత్రి ఇక్కడ పత్రికా నోటీయంగా తెలియచేసింది.

డాక్టర్ రాఘవేంద్రరావు నేడు సెలవుకు దరఖాస్తు చేశారని. డాక్టర్ వాయ్ రేపు దరఖాస్తు చేశారని తెలుస్తున్నది.

ఇటీవల గాంధీ ఆస్పత్రి నుంచి ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి బదిలీ చేయబడిన డాక్టర్ ఎన్. ఎల్. వి. స్వామి డాక్టర్ వాయ్ స్థానంలో రావచ్చునని తెలుస్తున్నది.

పెద్దఎత్తున డాక్టర్ల బదిలీకి సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15— ప్రభుత్వ డాక్టర్లను త్వరలో ఒక చోటనుంచి మరొక చోటకి పెద్ద ఎత్తున బదిలీచేయనున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఒకచోట మూడు ఏళ్ళకు ఎక్కువ పని చేస్తున్న ప్రతి ప్రభుత్వ డాక్టరును బదిలీ చేయాలని. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె రాజమల్లు ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఈ మేరకు ఇదివరకే ఒక నిబంధన వున్నప్పటికి. ఇది సరిగా అమలు కావడం లేదు

రాజకీయ ప్రాబల్యం కలిగిన డాక్టర్ ఒకచోట దశాబ్దాల తరబడి ఎట్టి బదలీ లేకుండా కదిలిపోతున్నారు. రాజకీయంగా పలుకుబడిలేని డాక్టర్లు గ్రామీణ ప్రాంతాలలోను, కొన్ని సందర్భాలలో మారుమూల ప్రాంతాలలో సర్వీస్ అంతా గడిపవలసి వస్తున్నది.

అన్ని తరహా ఆస్పత్రులలో పనిచేయడానికి డాక్టర్లందరికి అవకాశం లభించేటట్లు చూడగలనని శ్రీ రాజమల్లు "ఆంధ్రజ్యోతి" విలేకరితో నేటి సాయంత్రం చెప్పాడు.

ఒకటి, రెండు రోజులలో జరిగే మొదటి దఫా బదిలీలలో 50 మందికి పైగా డాక్టర్లు వున్నారని. వీరిలో ఉన్నత స్థాయిలో వున్నవారు. రాజకీయ ఎలుకులడిగేలవారు వున్నారని తెలుస్తున్నది.

ప్రసాదంపాడు వద్ద లారీ దూసుకుపోగా ముగ్గురి మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 15— ఇక్కడికి పడమటగా నున్న ప్రసాదంపాడువద్ద నిన్న ఉదయం సుమారు 11-30 గంటలకు జరిగిన లారీ ప్రమాదంలో ముగురు మరణించారు వీరిలో ఎనిమిదేండ్లకు చెందిన నాంచారెడ్డి అక్కడికక్కడే మరణించాడు.

మిగతా ఇద్దరు వీరం రామారావు (వించిపేట-విజయవాడ). పేక్ మస్తాన్‌సాహెబ్ (ఎనికేపాడు). ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చిన అంబులెన్సు దారిలోనే చనిపోయారు.

వీరు రోడ్డుపెండకి నడచివెళ్తుండగా లారీ ఢీకొన్నట్లు తెలుస్తున్నది

శేరళలోని కరిపురూ గ్రామంలోకుటుంబ కలహం కారణంగా నలుగురు మరణించినట్ల. ఇద్దరు తీవ్రంగా గాయపడినట్టు ఆలిపీ వార్త.

ఎయిర్‌లైన్స్ యాజమాన్యం సిబ్బంది చర్చలు విఫలం

న్యూఢిల్లీ, జనవరి 15— ఇండియన్ ఎయిర్‌లైన్స్ యాజమాన్యం, ఎయిర్‌కార్పొరేషన్ employees యూనియన్ ప్రతినిధులమధ్య నేడు చర్చలు జరిగినా కూడా ఎయిర్‌లైన్స్‌లో 51 రోజులుగా కొనసాగుతున్న లాకౌట్‌కు పరిష్కారాన్ని కనుగొనడంలో విఫలం అయాయి.

కనీసం కొద్దిరోజులుగా యాజమాన్యంతో పెక్కు పర్యాయాలు చర్చలు జరిపినట్లు యూనియన్ ప్రతినిధులు నేడు అనీషెట్ పెనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. సత్యమూర్తి కలుసుకొని క్లుప్తంగా చర్చలు జరిపారు ఈ చర్చలు తిరిగి గురువారం జరుగుతాయని శ్రీ సత్యమూర్తి విలేకరులకు చెప్పారు

ఒక ముఖ్య విషయంపై ఉభయులకు అంగీకారం కుదిరినట్లు తెలుస్తున్నది అయితే ఈ విషయంపై ఆలోచించడానికి యాజమాన్యానికి ఇంకా కొంత వ్యవధి కావాలని కోరడం జరిగింది అందువల్ల యూనియన్ ప్రతినిధులను తిరిగి గురువారం రమ్మని చెప్పడం జరిగిందని యూనియన్ తరపున ఒకరు తెలియజేశారు.

ప్రాణాలు హరించిన గాలిపటాల ఆట

రాజకోట జనవరి 15— మకర సంక్రాంతి ఎగ్జిబిషన్ సందర్భంగా గాలిపటాల ఎగురవేయడంలో నిన్న ఇక్కడ ఒక వ్యక్తి చనిపోయాడు. మరి ఇద్దరికి గాయాలు తగిలాయి

ఇంటి పైభాగం నుంచి కిందపడిన 13 సంవత్సరాల బాలిక కూడా గాయపడిన వారిలో వుంది.

గాయపడిన వారినందరిని ఆస్పత్రిలో చేర్చారు. అయితే ఒకరు గాయాలతో మరణించడం జరిగింది.

నకిలీ నోట్ల కేసులో ముద్దాయి మరణోదంతం

ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలిస్తున్నారట

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 15— నకిలీ నోట్ల తయారీ ముఠాలో ఒకరుగా అనుమానంతో గుంటూరు పోలీసులు నిర్బంధించిన అనంతరం అనుమానాస్పద పరిస్థితులలో రోడ్డు ప్రమాదంలో శ్రీమతి సరోజిని దేవి పోయిన ఉదంతం పూర్వాపరాలన్నిటిని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు స్వయంగా పరిశీలిస్తున్నారని తెలిసింది

శ్రీమతి సరోజిని గుంటూరులో ఒక ట్యుటోరియల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నారని తెలిసింది. ఈమె కర్నూలుకు చెందినవారు. మృతికి సంబంధించిన వార వత్రికలలో తదిని. ముఖ్యమంత్రి పోలీస్ శాఖ నుంచి వివరమైన నివేదికను తెప్పించారని తెలిసింది.

స్థానిక పోలీసులే. ఈ విషయంలో ఇంతవరకు దర్యాప్తు జరుపుతున్నప్పటికి రాష్ట్ర నేర పరిశోధక శాఖ త్వరలోనే దర్యాప్తు చేపట్టవచ్చునని తెలిసింది.

రాజకీయాలలోనూ పాంపిక జీవనంలోని ప్రముఖులే కాక ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్నత స్థాయిలో వున్న కొందరుకూడా ఈ నకిలీ నోట్లలావాదేవీలతో సంబంధం కలిగివున్నట్లు పోలీస్ ప్రచార కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

కోయంబత్తూరు, హైదరాబాద్, మద్రాస్‌లలోని కొందరు ప్రముఖులతో శ్రీమతి సరోజిని జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు పోలీసులకు దొరికినవని తెలిసింది.

పొన్నూరు తనుకవెళ్ళడానికి ఢిల్లీలో తీసుకునిపోతూ వుండగా, ఆమె రిక్షానుంచి దుమికి లారీ క్రిందపడి ఆత్మహత్య చేసుకున్నదని పోలీసుల కథనం.

శవపరీక్ష కూడా జరిపించకుండా, ఆమె మృతదేహాన్ని దహనంచేసేందుకు అధికారులు అనుమతి విచ్చినట్లు తెలుస్తున్నది

ఇంతకుముందు కూడా ఇందరలో ఒక వ్యాయామ శ్రీమతి సరోజిని నకిలీ నోట్ల కేసులో అరెస్టుకాబడినట్లు తెలిసింది సరంలో ఒక పెద్ద హోటలో కూడా ఆమెకు సంబంధం వున్నదని అంటున్నారు

కేరళలో బ్లాక్ మార్కెట్ దారులపై దొంగనిల్వదారులపై కఠిన నిబంధనలను వినియోగించకపోవడం నిజంకాదని ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ ఖండించినట్లు తిరువేంద్రం వార్త.

తెలంగాణా ప్రాంతీయ సంఘం రద్దు: రాష్ట్రపతి ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15— తెలంగాణా ప్రాంతీయ సంఘంగా వ్యవహరిస్తూవచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం జనవరి 13 వ తేదీన రద్దయింది.

కేంద్ర ప్రభుత్వం హోం మంత్రిత్వశాఖ ఈ మేరకు జారీచేసిన ఒక ఉత్తరువు అసాధారణమైన గజెట్‌లో ప్రకటితమైంది.

రాష్ట్రాంగంలోని 371 వ సూత్రం ఒక తన నిబంధన ప్రకారం లభించిన అధికారాలను పురస్కరించుకొని 1958 నాటి ప్రాంతీయ సంఘం ఉత్తరువులోని మూడవ షెడ్యూలులో సూచించిన సవరణల కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవ్యవహారాల నిర్వహణ నిబంధనావళిలో చేర్చిన నియమాలను మినహాయించాలని. ప్రాంతీయ సంఘం ఉత్తరువును ఉపసంహరించుకొనాలని రాష్ట్రపతి ఆదేశించారు.

ఈ ఉత్తరువు వెంటనే అమలులోకి వచ్చినట్లుకూడా అధికారప్రకటన తెలుపుతున్నది.

మహారాష్ట్ర ఉపఎన్నికలలో ప్రతిపక్షాల విజయాలు

బొంబాయినుంచి కమ్యూనిస్టు, రామ్‌టెక్ నుంచి మహావిదర్భరాజ్యసంఘర్ష అభ్యర్థుల ఎన్నిక

అసెంబ్లీకి సోషలిస్టుపార్టీ. పెజంట్స్ పార్టీల గెలుపు

బొంబాయి, జనవరి 15— మహారాష్ట్రలో రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలలో రెండు పార్లమెంటరీ నియోజకవర్గాలు, పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ అభ్యర్థి రెండు అసెంబ్లీ నియోజకవర్గాలలో మొన్న శ్రీ జి. ఎ డేశ్‌ముఖ్ ఎన్నికైనాడు.

ఈ సీటును కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుచుకున్నారు.

సవంత్‌వాడీనుంచి సోషలిస్టు అభ్యర్థి ఎన్నిక

సవంత్‌వాడీ, జనవరి 15— మహారాష్ట్ర అసెంబ్లీకి సవంత్‌వాడీ నియోజకవర్గం నుంచి జరిగిన ఉప ఎన్నికలలో సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ జయానంద్ శివరామ్ మిశ్కార్ ఎన్నికైనట్లు నేడు ప్రకటించారు.

రామ్‌టెక్‌లో కాంగ్రెసు ఓటమి

రామ్‌టెక్ పార్లమెంటరీ నియోజకవర్గంలో మహావిదర్భ రాజ్య సంఘర్ష సమితి అభ్యర్థి శ్రీ రామ్‌హేత్ తన సమీప కాంగ్రెసు ప్రత్యర్థి శ్రీ ఎ. జె కలాంకరీపై సుమారు 37 ఓట్ల తేడాతో ఓడించాడు.

సంగోలానుంచి పెజంట్స్, వర్కర్స్ పార్టీ గెలుపు

సంగోలా నియోజకవర్గంనుంచి మహారాష్ట్ర పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ అభ్యర్థి శ్రీ జి. ఎ డేశ్‌ముఖ్ ఎన్నికైనట్లు నేడు ప్రకటించారు.

బొంబాయిలో కమ్యూనిస్టు విజయం

బొంబాయి, జనవరి 15— మధ్య బొంబాయి లోకసభ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయాడు. కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీమతి రోజా దేశ్‌పాండే ఎన్నికయ్యారు.

(మిగతా 2 వ పేజీలో)

ఉత్తరప్రదేశ్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

జాబితాకు సెంట్రల్ కమిటీ ఆమోదం: మరికొన్నిస్థానాలు కమ్యూనిస్టుల కివ్వవచ్చునట

న్యూఢిల్లీ, జనవరి 15— కాంగ్రెసు సెంట్రల్ ఎలెక్షన్ కమిటీ నేటి ఉదయం ఇక్కడి దాదాపు నల్గురి గంటలపాటు సమావేశమై ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సుమారు అరవైమంది పేర్లతో మిగిలినవారి అభ్యర్థులందరి జాబితాకు తుదిరూపమిచ్చినట్లు తెలియచేస్తున్నది.

ఈ మిగిలిన అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను నిర్ణయించే అధికారాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్ శర్మకు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణకు అప్పగించారు

శ్రీమతి గాంధీ ఉత్తరప్రదేశ్‌లో రెండు రోజులపాటు పర్యటన జరిపి రాజధానికి తిరిగి వచ్చిన తర్వాత సెంట్రల్ ఎలెక్షన్ కమిటీ తిరిగి సమావేశమౌతుంది.

మరికొన్ని అసెంబ్లీ స్థానాలలో అభ్యర్థుల విషయమై సవరణలు చేసేటానే విషయమై కమ్యూనిస్టు పార్టీతో జరుగుతున్న చర్చలు కొనసాగుతున్నవని తెలుస్తున్నది.

ఈ నియోజకవర్గాలలో తమకే బలం వున్నట్లు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయమై సవరణలు జరిగే వీలు అయినంతవరకు వుంటవచ్చునని తెలుస్తున్నది

కమ్యూనిస్టు పార్టీ మొత్తం 24 స్థానాలను కోరగా, 17 మాత్రమే ఇవ్వడానికి కాంగ్రెసు ఇంతవరకు అంగీకరించింది.

వివాదాస్పదమైన ఈ స్థానాల విషయంలో ఒకవేళ కుదరకపోతే తమకు ఎక్కువ వాటికి తమ అభ్యర్థులను పోటీపెట్టగలవని భావిస్తున్నారు. మిగిలిన స్థానాలలో కాంగ్రెసు, సి. పి. ఐ మధ్య పోటీ వుంటోంది.

సెంట్రల్ ఎలెక్షన్ కమిటీ ఒరిస్సా, మణిపూర్‌లకు కూడా పార్టీ అభ్యర్థుల జాబితాలను తుదిసారిగా నిర్ణయించనున్నట్లు తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, మణిపూర్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల జాబితాలు గురువారంనాడు వెల్లడికాగలవని భావిస్తున్నారు.

వన్య మృగ బాలుడు

బ్రహ్మపుర్, జనవరి 15— వన్య మృగాలు పెంచుతున్నాయని విశ్వసిస్తున్న ఎని పంపత్సరాల బాలుని స్థానిక ఆస్పత్రిలో చేర్చారు.

ఒరిస్సా జిల్లాలోని అనికిలో వేటకు వెళ్ళిన బృందానికి ఈ బాలుడు దొరికాడు.

ఆ బాలుడు మాట్లాడలేకపోవడం, జంతువు మాదిరిగా అరుస్తాడు. కాళ్ళు చాచుకోలేడు. మెత్తటి ప్రక్కలో ఎడుగు పెడితే ఇబ్బంది పడతాడు.

A. P. అడ్డె పర్చింగ్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్
సమావేశము
కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు జనవరి 17, 18 లలో హైదరాబాద్ వచ్చు సందర్భము ది. 31-3-73 కు ముందు హెచ్ టి ఓ ఇన్ పెక్షన్ అప్ ఎక్సైజ్ వారి అప్రూవల్ RMI యాక్టుకింద ఎక్సిస్టు అయిన మిల్లులు కట్టినవాటికి వర్తించు విషయమై ముఖ్యమంత్రిగారికి మెమొరాండమ్ ఇచ్చు నిమిత్తం 18-1-74 ఉదయం గం॥ 8 లకు హైదరాబాద్ లంచ్చి రోడు విజయా మైచూరీ లేఫ్‌వద్దకు రావలసినదిగా కోరుచున్నాము. సిమ్మిలకు పిడిగా ప్రాయుటకు సమయము దొరనందున ఇదే ఆహ్వానముగా ఎంచి తప్పక రాకోడతాము.
ఇట్లు,
కార్యదర్శి
A. P. అడ్డె పర్చింగ్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్,
Phon No 585. తెనాలి

1974 జనవరి 16 బుధవారం	1974 జనవరి 17 గురువారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బ॥ నవమి: తె॥ 5-49 స్వాతి: తె॥ 4-10 వర్జ్యం: ఉ॥ 9-19 నుంచి 10-57 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బ॥ దశమి: తె॥ 6-29 విశాఖ: తె॥ 5-21 వర్జ్యం: ఉ॥ 10.03 నుంచి 11-44 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

స్నేహసాధన కృషిలో జాప్యం

ఇండియాతో స్నేహ సంబంధాలను నెలకొల్పుకొనాలన్న ఆసక్తి పాకిస్తాన్‌లో సర్వత్రా కానవస్తున్నదట. పాక్ ప్రధాని భుట్టోతో ఇటీవల సంభాషించి తిరిగివచ్చిన స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ పీలూమోడీ ఈ విషయాన్ని మొన్న వెల్లడించారు.

శ్రీ మోడీకి భుట్టో వ్యక్తిగత మిత్రుడట. అందువల్ల ఆయనతో వ్యక్తిగత సంభాషణల సందర్భంలో ఇండియాతో స్నేహ సంబంధాలను నెలకొల్పుకొనాలన్న కోర్కెను భుట్టో వెల్లడించి వుండవచ్చు. కాని, ఈ కోర్కె పాకిస్తాన్ ప్రభుత్వ విధానాలలో, వైఖరులలో ఎందుకు వెల్లడికావడం లేదు?

భారత ఉప ఖండంలో శాశ్వత శాంతిని నెలకొల్పడం, ఉపఖండంలోని దేశాలమధ్య స్నేహ సంబంధాలు నెలకొనడం తన అభిమతమని ఇండియా పలుసార్లు స్పష్టం చేసింది. ఈ అభిమానాన్ని అనుసరించి అది పాకిస్తాన్‌తో సిమ్లా ఒప్పందాన్ని కుదుర్చుకుని ఏడాదిన్నర దాటింది. అయితే, ఇప్పటికికూడా ఆ ఒప్పందంలోని అంశాలు పూర్తిగా అమలు కాలేదు. దీనికి బాధ్యత ఎవరిది? పాకిస్తాన్‌ది కాదా?

ఇండియాలోని పాక్ యుద్ధ ఖయిదీలను, పాకిస్తాన్‌లోని బెంగాలీలను, బంగ్లాదేశ్‌లోని నాన్ బెంగాలీలను స్వదేశాలకు తరలించడానికి ఢిల్లీలో ఒప్పందం జరిగింది. ఈ మూడు వర్గాలవారి తరలింపు దాదాపు ఒకేసారి జరగవలసి వున్నది; వచ్చే ఫిబ్రవరిలోగా పూర్తి కావలసి వున్నది. ఇప్పటికి పాక్ యుద్ధ ఖయిదీలు 46 వేల మంది స్వదేశానికి తరలివెళ్లారు. పాకిస్తాన్‌నుంచి 80 వేల మందికిపైగా బెంగాలీలు బంగ్లాదేశ్ తరలి వెళ్ళారు. కాని, బంగ్లాదేశ్‌నుంచి పాకిస్తాన్ కేవలం 36 వేల మందిని మాత్రమే ఇప్పటివరకు స్వీకరించింది. ఇంతే కాక, బంగ్లాదేశ్‌నుంచి వెళ్ళిపోగోరుతున్న రెండు లక్షలమంది నాన్-బెంగాలీ ముస్లిముల దరఖాస్తులను పాకిస్తాన్ తిరస్కరించింది.

ఢిల్లీ ఒప్పందం ప్రకారం మూడువర్గాల వారిని స్వదేశాలకు తరలించడం పూర్తిఅయిన తర్వాత యుద్ధ నేరాలకు విచారణ జరగవలసి వున్న 195 మంది పాక్ ఖయిదీల సమస్యపై ఇండియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు చర్చలు జరపవలసి వున్నది. ఇందుకు ముందుగా పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ను గుర్తించవలసి వున్నది. కాని, పాకిస్తాన్ ముందుగా 195 మంది ఖయిదీలను బేషరతుగా విడుదలచేస్తే తప్ప బంగ్లాదేశ్‌ను గుర్తించబోనని భీష్మిస్తున్నది. ఇది ఢిల్లీ ఒప్పందానికి విరుద్ధమైన రెండవ చర్య.

బంగ్లాదేశ్‌ను గుర్తించడం ఆలస్యమైనా, ఈలోగా తమ ఉభయ దేశాల మధ్య సాధారణ సంబంధాలను నెలకొల్పుకొనడం ఉపఖండంలో ఉద్రిక్తతల సడలింపుకు దారితీయగలదన్న భావంతో వాజేయ్యాన్ని, రాకపోకలను పునరుద్ధరించుకొందామని ఇండియా పాకిస్తాన్‌కు సూచించింది. కాని, ఈ సూచనకు కూడా పాకిస్తాన్‌నుంచి ఎట్టి సమాధానం ఇంతవరకు రాలేదు.

కుదుర్చుకున్న ఒప్పందాలలో దేన్నీ సక్రమంగా, సకాలంలో అమలుచేయడానికి పాకిస్తాన్ తొందర చూపడంలేదు. చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. పైగా, ఏ సూచన చేసినా ఏదో మడత పేచీలు లేవదీస్తూ, స్నేహ సాధన కృషికి అవరోధాలు కల్పిస్తున్నది, అయిసప్పుడు, ప్రధాని భుట్టోతో సహా పాకిస్తాన్‌లో తాను సంభాషించిన ప్రతివారు ఇండియాతో స్నేహ సంబంధాలకోసం తహతహలాడుతున్నారన్న భావం శ్రీ పీలూమోడీకి ఏ విధంగా కలిగిందో తెలియడం లేదు.

గుజరాత్‌లో ప్రశాంతి

అహ్మదాబాద్, జనవరి 15— వారం రోజులపాటు దోపిడీలు, గృహదహనాలు, దౌర్జన్య సంఘటనలు జరిగిన తరువాత నేడు గుజరాత్ రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్రంలో నేటి మధ్యాహ్నంవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినట్లు సమాచారమేదీ అందలేదని అధికార ప్రతినిధి ఒకరు విలేకరులతో చెప్పారు.

అహ్మదాబాద్, బరోడా మొదలైనచోట్ల కర్ఫ్యూ తొలగించారు. అయితే అహ్మదాబాద్‌లో రాత్రిపూట ఏడు గంటల కర్ఫ్యూ అమలులో వుంటుంది.

రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి బృహత్పథకం

—మంత్రి శ్రీ వెంకట్రావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 15— రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో రహదారులు అవసరాలను అవగాహనచేసుకొని రాష్ట్ర స్థాయిలో రహదారుల అభివృద్ధికి ఒక బృహత్ పథకాన్ని రూపొందించడానికి ప్రతి జిల్లాలోను జిల్లా స్థాయిలో రహదారుల సమీక్షలను ఏర్పాటు చేయగలమని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి శ్రీ దమ్ము మోటు వెంకట్రావు నేటి ఉదయం ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

వ్యాపారప్రాముఖ్యంకల రోడ్ల అభివృద్ధికి కేంద్ర సహాయం అన్న పథకం క్రింద కోస్తా జిల్లాలలో మత్స్య పారిశ్రామికులకు తమ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కలిగే విధంగా రోడ్లను సముద్ర తీరం వెంబడి ఏర్పాటు చేసే యోచన కూడా కలదని మంత్రి అన్నారు.

రోడ్ల నిర్మాణం విషయంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన పేదక జిల్లాల ప్రాదేశికులు ప్రాధాన్యమివ్వనున్నట్లు ఆయన తెలియచేశారు.

రైల్వే ఓవర్‌బ్రిడీలను అవసరమైన చోట్ల నిర్మించే విషయంపై తాము కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించగలమని అన్నారు. మంగళగిరివద్ద ఓవర్‌బ్రిడ్జి విషయం ప్రస్తావించి అందనాలను కేంద్ర ప్రభుత్వానికి లోగడే పంపించడం జరిగిందని అన్నారు.

బంజరు భూముల పంపకం కార్యక్రమాన్ని మరింత చురుకుగా అమలుచేయగలమని. బంజరు భూములను ఆక్రమించుకొన్నవారిలో అర్హులైన పేదవారికి ఆ భూములే పట్టాలు ఇస్తామని అన్నారు.

భూస్వాములు ఆక్రమించుకొన్న భూములనుంచి వారిని తొలగించి ఆ భూములను కూడా పేదలకు పంచడం జరగగలదని ఆయన వెల్లడించారు.

హరిజనులకు ఇళ్ళస్థలాల కేటాయింపు గురించి విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ, భూసంస్కరణవల్ల లభించిన మిగుల భూములను హరిజనులకు ఇళ్ళస్థలాలుగా ఇవ్వాలని ఒక ప్రతిపాదన కలదని. అయితే, అన్ని గ్రామాలలో మిగులు భూములు హరిజనుల ఇళ్ళ స్థలాలకు అనువైన ప్రదేశంలోనే లభించగలవనే నమ్మకం లేదు కనుక ఆ సమస్యను హరిజనుల ఇళ్ళస్థలాలకు ముడిపెట్టడం సరియైనది కాదని, అందువలన భూసంస్కరణలతో నిమిత్తం లేకుండానే హరిజనులకు ఇళ్ళ స్థలాల కేటాయింపును పూర్తి చేయవలసివున్నదని ఆయన అన్నారు.

వెనుకబడిన ప్రాంతాలు రాష్ట్రంలో ఎక్కడివున్నా వాటిని అభివృద్ధిపరచడానికి కేంద్ర సహాయంతో కృషిచేయడం అన్న సూత్రాల పథకంలో ప్రధానాంశమని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తాము మంత్రిగా రహదారుల అభివృద్ధికి చేయదలచినకృషి జయప్రదం కావడానికి అందరి సహకారాన్ని తాము అర్థిస్తున్నామని ఆయన విజ్ఞప్తి చేశారు.

మహాపాగ్గేయకారుడు త్యాగరాజస్వామి

రాజధాని సంస్మరణ సభలో పలువురి జోహార్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15— త్యాగరాజస్వామి 127వ ఆరాధనోత్సవం శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో మాజీ శాసనసభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వైస్ ఛైర్మన్ శ్రీ జె. బాపురెడ్డి ప్రారంభించారు.

శ్రీ బాపురెడ్డి మాట్లాడుతూ, త్యాగరాజస్వామి సంగీతంలో మహా తరమైన నూతన యుగాన్ని సృష్టించిన మహనీయుడని. దాదాపు రెండు వేల కృతులు రచించినట్లు చెబుతారు కాని, మనకు లభించేవి వెయ్యి మాత్రమేనని. అవన్నీ చాలా ఎన్నిదిద్దిచెందిన రసవత్తరమైన కీర్తనలే నని అన్నారు.

శ్రీ వావిలాల మాట్లాడుతూ, రాగమునకు, సాహిత్యమునకు విచిత్ర సంబంధం కలిగించి చమత్కారంచూపిన మహాపాగ్గేయకారుడని సంస్మరించారు.

విలయ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు త్యాగరాజస్వామి జీవిత విశేషాలను వివరించారు. కార్యదర్శి కృతజ్ఞతలతో సభ ముగిసింది.

చికాగో నగర్ న్యూమ్యూజికల్ క్లబ్బులు ఎన్రిపాల్ శ్రీ నారాయణ అధ్యక్షతన విద్యార్థులు త్యాగరాజస్వామి కృతులు పాడి వినిపించారు

'ఏలేరు ఆయకట్టులో గొట్టం బావులత్రవ్వకానికి ఋణాలు'

సామర్లకోట చెరకు ఉత్పత్తిదార్ల విజ్ఞప్తి

(ఆంధ్రజ్యోతి విలేకరి)

పెద్దాపురం, జనవరి 15 తూర్పు గోదావరి జిల్లా సామర్లకోటలో చెరకు ప్రసార క్షేత్రం అధ్యక్షతన మొన్న రైతు దినోత్సవం జరిగినది. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ గొడే జగన్నాథరావు స్వాగతం పలికారు. డి. ఎస్.ఎ. కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ వి. ఎం. రాఘవకృష్ణన్ సభకు అధ్యక్షత వహించారు.

డెక్కన్ సుగర్ ఫ్యాక్టరీ చెరకు అభివృద్ధిపథకాలు అధ్యక్షులు శ్రీ తుమ్మల శ్రీరామమూర్తి పథకం ప్రారంభిస్తూ, గొట్టం బావులను నిర్మించుకొనేందుకు ఏలేరు ఆయకట్టు రైతులకు ఋణాలను ఇప్పించవలసి నదిగా ప్రభుత్వానికి సామర్లకోట ఎంబసీదార మిల్లు యాజమాన్యంవారికి విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. అమ్మిరాజు, అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ బాస్తి రామచంద్రరావు ఉపన్యసిస్తూ, చెరకు సాగుకు శాస్త్రీయ పద్ధతులను అమలరిచవలసిందిగా కోరారు.

డి. ఎస్. ఎ. కంపెనీ కేన్ సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖరరావు వందన సమర్పణం చేశారు.

అంధ్ర ప్రాంతంలో ఎం.బి.బి.ఎస్. ప్రవేశ పరీక్షలు

దరఖాస్తుల జారీకి గడువు పొడిగింపు

హైదరాబాద్, జనవరి 13— ఆంధ్ర ప్రాంతంలో ఎం. బి. బి. ఎస్. కోర్సులో ప్రవేశ పరీక్షల దరఖాస్తులను జారీ చేయడానికి గడువును జనవరి 16 వరకు పొడిగిస్తూ ఆరోగ్య, వైద్య సర్వీసుల డైరెక్టర్ డాక్టర్ కె. రమేష్‌బాబు నేడిక్కడ ప్రకటించారు.

తూర్పు గోదావరి జిల్లాలో స్వయం ఉపాధి పథకాలు

156 కి మాత్రమే సహాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, జనవరి 15— తూర్పు గోదావరి జిల్లాలో స్వయం ఉపాధికల్పన పథకాల కింద పథ్రిన 778 దరఖాస్తులకుగాను, 300 ఆర్థిక సహాయం నిమిత్తం బ్యాంకులకు పంపామని, అయితే అందులో 156 దరఖాస్తులకు మాత్రమే సహాయం లభించిందని జిల్లా కలెక్టరు శ్రీ వి. ఎస్. రంగాచారి తెలియజేశారు.

శ్రీ రంగాచారి, స్వయం ఉపాధికల్పన పథకంక్రింద శ్రీ జి. వి. సుబ్బారావుకు ఇటీవల ట్రాక్టరును అందజేశారు. ఈ ట్రాక్టరు కొవ్వూరుకు యూనియన్ బ్యాంకు ఆర్థిక సహాయం చేసింది.

ఈ సందర్భంగా జరిగిన సభలో పార్లమెంటు సభ్యుడు ఎం. ఎస్. సంజీవరావు మాట్లాడుతూ, బడుగ వ్రణాళికలో విద్యుత్శక్తి ఉత్పత్తి పెంచవలసిన ఆవశ్యకతను గురించి వక్కాణించారు.

తొలుత శ్రీ బూరయ్య స్వాగతం పలికారు. శ్రీ శె. పిరయ్య, శ్రీ కె. నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ పి. సి కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

రాపూర్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

నెల్లూరు, జనవరి 15— ఈ నెల 11 న ఇక్కడికి 38 మైళ్ళ దూరానవున్న రాపూరులో రొటరీక్లబ్ ఆధ్వర్యాన నేత్ర వైద్య చికిత్సా శిబిరం నిర్వహించబడినది.

మూడు కోట్లతో పంచదార ఫ్యాక్టరీ

కోవూరు సమితిలో ఏర్పాటుకు పరిశీలన

కోవూరు, జనవరి 15— మూడుకోట్ల రూపాయలతో స్థాపించనున్న పంచదార ఫ్యాక్టరికి అవసరమైన సిటిని లభింపచేసే దావుల త్రవ్వకానికి సంబంధించి దూగర్భ జల సర్వే కార్యక్రమం ఇటీవల కోవూరు, బుచ్చి సమితులలోని మందివర్తి, ఇనమడుగు ఎల్లాయపాలెం గ్రామాలలో జరిగింది.

రాష్ట్ర భూగర్భ జలశాఖకు చెందిన సీనియర్ హైడ్రోజియాలజిస్టు శ్రీ ఎం. కరీముద్దీన్, అసిస్టెంట్ హైడ్రోజియాలజిస్ట్ శ్రీ కె. శివరాంలు ఈ సర్వే నిర్వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ కె. వెంకటరామరెడ్డి, బి.డి.ఒ. శ్రీ ఎం. యానాది, సహకార శాఖ అధికారులు వారివెంట వున్నారు.

1250 ఉన్నుల పంచదార ఉత్పత్తి చేయగల ఈ ఫ్యాక్టరీ, నదివేల ఎకరాలలోని చెరకును వినియోగించుకుంటుంది.

ఏజన్సీ టీచర్ల సంఘం

పెద్దాపురం, జనవరి 15— తూర్పు గోదావరి జిల్లా ఏజన్సీ టీచర్స్ యూనియన్ సమావేశం మొన్న ఎటిక్కూరులో జరిగినది. జిల్లా జాతీయ ఉపాధ్యాయ పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ మారెళ్ళపూడి వీరభద్రరావు అధ్యక్షత వహించారు. జిల్లా ఏజన్సీటీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ బళ్ళ రత్నరాజు స్వాగతం పలికారు.

సర్వశ్రీ రాపాక సుందరరావు, కరాటపు సూరన్న, కొరిపిల్లి సూర్యారావు చౌదరి, ఎం. రాజరత్నం, వి. రాజారావు ప్రభృతులు ప్రసంగించారు.

గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన

23 మంది కాంగ్రెస్ శాసనసభ్యుల సూచన

అహమ్మదాబాద్, జనవరి 13— అరికట్టరల సమస్యపై మూడు రోజులుగా గుజరాత్‌లో దౌర్జన్యకాండ చెలరేగి క్రమంగా సాధారణ పరిస్థితులు తిరిగి ఏర్పడుతుండగా కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీలో శ్రీచిమన్‌భాయ్ పటేల్‌కు వ్యతిరేకంగా ప్రత్యర్థివర్గం ఒకటి ఐయుటనడింది.

ఎడుగురు మాజీ మంత్రులు, డిప్యూటీ మంత్రులతో సహా మొత్తం 23 మంది శాసనసభ్యులు గాంధీనగర్‌లో నేటి మధ్యాహ్నం సమావేశమై, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి అందోళనకరంగా తయారైన దృష్ట్యా రాష్ట్రపతిపాలన విధించాలని కోరడానికి నిర్ణయించారు.

ఆంధ్ర ప్రాంతంలో ఎం.బి.బి.ఎస్. ప్రవేశ పరీక్షలు

దరఖాస్తుల జారీకి గడువు పొడిగింపు

హైదరాబాద్, జనవరి 13— ఆంధ్ర ప్రాంతంలో ఎం. బి. బి. ఎస్. కోర్సులో ప్రవేశ పరీక్షల దరఖాస్తులను జారీ చేయడానికి గడువును జనవరి 16 వరకు పొడిగిస్తూ ఆరోగ్య, వైద్య సర్వీసుల డైరెక్టర్ డాక్టర్ కె. రమేష్‌బాబు నేడిక్కడ ప్రకటించారు.

అణు విద్యుత్ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన

నరోరా, (యు. పి.) జనవరి 13— భారీ ఎటున విద్యుత్శక్తి ఉత్పత్తి చేయడంలో అణుశక్తిని వినియోగించడానికి ఇండియా మరొకవర్గగ్గె కొన్నది. నేడిక్కడ నార్వత అణు విద్యుత్ కేంద్రం నిర్మాణానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శంకుస్థాపన కావించారు.

ఈ కేంద్రం నిర్మాణం పూర్తి అయిన తరువాత 440 మెగావాట్ల విద్యుత్శక్తి ఉత్పత్తి చేస్తుంది. దీని నిర్మాణ వ్యయం 210 కోట్ల రూపాయలని అంచనా వేశారు.

సభలు - సమావేశాలు

గుంటూరు, జనవరి 15— ఎల్లలగడ్డ సదస్సు 16 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు భారతీయ విద్యాభవన్‌లో డాక్టరు కాపరనేని జయప్రద అధ్యక్షతన జరుగుతుంది.

ఇజ్రాయెల్ నాయకులతో తిరిగి కిసింజర్ చర్చలు

జెరూసలెం, జనవరి 15 — సూయెజ్ కాల్వ రంగంలో సేనల ఉపసంహరణ విషయమై ఈజిప్టు చేసిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలతో అమెరికా విదేశాంగ మంత్రి డాక్టరు కిసింజర్ నిన్నరాత్రి ప్రొద్దుపోయిన నిమ్మట తిరిగి ఇక్కడికి వచ్చారు.

ఇజ్రాయెల్ సేనలను తగినంతగా ఉపసంహరించుకొన్న పక్షంలో తమ సాయుధ బలాలను తగ్గించడానికి ఈజిప్టు తన ప్రతిపాదనలో సంసిద్ధత ప్రకటించింది.

ఉభయపక్షాల మధ్య విభేదాలను చాలా వరకు తొలగించగలిగినట్లుగా తాను విశ్వసిస్తున్నానని డాక్టర్ కిసింజర్ చెప్పారు.

ఆయన ఇక్కడికి వచ్చేముందు ఈజిప్టులోని అస్వాన్‌లో ప్రెసిడెంట్ సాదాత్‌తో నాలుగు గంటలపాటు సంభాషణలు జరిపారు.

రామన్న ఒకటి, రెండు రోజులలో ఇజ్రాయెల్ నాయకులతో తాను జరపగల చర్చలు విభేదాలను మరింతగా తొలగించడానికి తోడ్పడగలవన్న విశ్వాసాన్ని డాక్టర్ కిసింజర్ వ్యక్తం చేశారు.

హెన్రీ కిసింజర్ జోర్డాన్ పర్యటన వాయిదా

అమ్మాన్, జనవరి 15— అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ హెన్రీ కిసింజర్ నేడు అమ్మాన్‌కు వందరించే కార్యక్రమం ఈ వారంలోనే మరొక రోజుకు వాయిదా పడినట్లు నిన్నరాత్రి జోర్డాన్ ప్రకటించింది.

ఈజిప్టు, ఇజ్రాయెల్ మధ్య రాయబారాలు జరుపడంలో కొత్తగా ఎర్పడిన పరిణామాల దృష్ట్యా డాక్టర్ కిసింజర్ జోర్డాన్ పర్యటన కార్యక్రమంలో మార్పు వచ్చినట్లు అధికార ప్రకటన వివరిస్తున్నది.

ఈజిప్టు—ఇజ్రాయెల్ చర్చల వాయిదా

జినీవా, జనవరి 15—ఒక వారం రోజుల విరామం తర్వాత నేడు ఇక్కడికి తిరిగి ప్రారంభం కావలసిన ఈజిప్టు, ఇజ్రాయెల్ సైనికాధికారుల చర్చలు వాయిదాపడినట్టు నిన్న రాత్రి బహ్యరాజ్య సమితి ప్రతినిధి ప్రకటించారు. ఈ చర్చలు పునఃప్రారంభానికి ఇంకా తేదీ నిర్ణయం కాలేదని ఆయన చెప్పారు.

మంత్రి అయినా చదువు కొనసాగింపు

రాయ్‌పూర్, జనవరి 13— ఈఏడాది మార్చిలో ఎమ్. బి. బి. ఎస్. పరీక్షలు వ్రాసే అభ్యర్థులలో మధ్య ప్రదేశ్ విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భాస్కర్ సింగ్‌పోర్టే ఒకరు.

తన వైద్య విద్యను కొనసాగించాలని అనుకుంటున్నట్లు 30 సంవత్సరాల శ్రీ పోర్టే నేడు విలేకరులతో చెప్పారు

ఈయన ఉపమంత్రిగా జనవరి ఎనిమిదవ తేదీ ప్రమాణ స్వీకారం చేశారు.

రాయలసీమ ప్రాంతంలో 20 వేల మందికి ఉపాధి

—అభివృద్ధి బోర్డు చైర్మన్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జనవరి 15— వెనుకబడిన రెండు జిల్లాలకు చెందిన రెండు భారీపరిశ్రమలతో రాయలసీమ ప్రాంతంలో సుమారు 20 వేల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని రాయలసీమ ప్రణాళిక అభివృద్ధి బోర్డు చైర్మన్ కె. వి. నరసన్న ఈ నెల 12వ తేదీన ఇక్కడి తెలియచేశారు.

రాయలసీమ ప్లానింగ్ డెవలప్‌మెంటు బోర్డు చైర్మన్ శ్రీ కె. వి. నరసన్న కర్నూలు బోర్డులు తనకు అరిపిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ విషయాన్ని తెలియచేశారు.

వ్యవస్థీయ దామోదరం సంజీవయ్య శంకుస్థాపన చేసిన వరదరాజస్వామి, గాజుల దిన్నె బ్రాజెక్టుల నిర్మాణం పూర్తిఅయ్యే రూపాయలు ఎతికొన్ని నిద్రించేయవలసినదిగా కరవు ప్రాంతాల కార్యక్రమాల డైరెక్టరు శ్రీ అరోరా మహబూబ్‌నగర్ జిల్లా అధికారులను ఆదేశించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. కె రెడ్డి ఈ విషయాన్ని విల్లడిస్తూ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టే ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం మూడుకోట్ల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయగిలదని చెప్పారు.

ఈ పథకం కింద ఇరిగేషన్, వ్యవసాయం, విద్యుచ్ఛక్తి, మత్స్య పరిశ్రమ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.

ఈ పథకానికి మార్చినాటికి అనుమతి లభించగలదని. వచ్చే ఆరిక సంవత్సరానికి పనులు చేపటడం జరుగుతుందని. ఈ పథకం కింద ఏటా 120 లక్షల రూపాయలు ఖర్చుచేస్తామని శ్రీ రెడ్డి తెలియచేశారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల నిరాహారదీక్షలు

హైదరాబాద్, జనవరి 15— రోడ్ రవాణా సంస్థలోని మజ్దూర్ యూనియన్ నేషనల్ వర్కర్స్ యూనియన్, మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్‌లతో కూడిన సమన్వయ సంఘం పిలుపు మేరకు మొన్న ఆర్. టి. సి ఉద్యోగులు ఒకరోజు రాష్ట్ర మంతటా నిరాహారదీక్ష జరిపారు.

జనరల్ మేనేజరు కార్యాలయం ఎదుట జరిగిన దీక్షలో 80 మంది కార్మికులు పాల్గొన్నారు. పెద్దుమండిలో సభకూడా జరిగింది.

ప్రతిపక్షాల విజయం

(1 వ పేజి తరువాయి)

అమెరికా సమీప జనసంఘ అభ్యర్థి కంపెనీ మూడు ఏడు వేల ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెసు అభ్యర్థి మూడవవారుగా వచ్చారు. మిగిలిన ముగ్గురు అభ్యర్థులు ధరావతు కోల్పోయారు.

శ్రీమతి దేశాయిందేశు 81,653. జనసంఘ అభ్యర్థి డాక్టర్ వి. ఎస్ ఎండీటీకు 74,877. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రామారావ్ అదికు 70 185 ఓట్లు వచ్చాయి

శ్రీమతి దేశాయిందేశ్ అమెరికా కార్మికనాయకురాలు. కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎ డాంగే కుమార్తె.

ధ్య భారతదేశం నియోజకవర్గం నుంచి 1957, 1967 ఎన్నికలలో శ్రీ డాంగే లోక్‌సభకు ఎన్నికయ్యారు. తరువాత ఆ నియోజకవర్గాన్ని రెండు నియోజకవర్గాలుగా విడదీయడం జరిగింది

1971 ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఆర్. డి. భండారే ఎన్నికయ్యారు. అయితే ఆ నియోజకవర్గాన్ని రెండు నియోజకవర్గాలుగా విడదీయడం జరిగింది.

"ప్రజాస్వామిక శక్తుల విజయం"

తన విజయం కార్మికవర్గానికి మంచిదని, ప్రజాస్వామిక శక్తుల విజయమని శ్రీమతి దేశాయిందేశ్ అన్నారు. గత డిసెంబర్ 30 వ తేదీనుంచి సమ్మె చేస్తున్న బొగ్గు కార్మికులు తమఆందోళనలో కూడా విజయం సాధించగలరని ఆమె అన్నారు.

ధరల పెరుగుదలకు నిరసన

ఒక పోటుకు తన బ్యాలెట్ పత్రంపై ధరలు పెరిగిపోతూ వుండగా, ఆహార ధాన్యాలు మాయమైపోతూ వుండగా, కాంగ్రెసును ఎలా నమ్మగలం అని మరాఠి లాయర్ కాంగ్రెసు అభ్యర్థిని ఉద్దేశించి వ్రాశాడు.

శ్రీ డాంగే వ్యాఖ్య

దేశ భవిష్యత్తును ప్రజాస్వామికశక్తులు, కార్మికవర్గం తమ చేతులలోకి తీసుకోబోతున్నదనడానికి ఇది ఓదర్శనమని కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ డాంగే ఎన్నికల ఫలితంపై వ్యాఖ్యానించారు.

జనసంఘం అభ్యర్థి గెలవనందుకు తనకు సంతోషంగావుందని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ టి. గోడేవాలా అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి గెలుపుకు శివసేన 'అవమానకరమైన పాత్ర' వహించిందని భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వాని గత రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శివసేనతో రహస్యంగా బొత్తు పెట్టుకోవడమే కాంగ్రెసు ఓడిపోవడానికి ప్రధాన కారణాలలో ఒకటని కొంతమంది కాంగ్రెసు నాయకులు వ్యాఖ్యానించారు.

పెక్కు రంగాలలో పరస్పర సహకారం

ఇండియా, రుమేనియాల అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 15— పెట్రోలు రంగానికి సంబంధించిన ఎరికరాలు, బొగ్గు, నూనెశుద్ధి కర్మాగారాలతోపాటు పెక్కు పారిశ్రామిక రంగాలలో పరస్పరం సహకరించుకొనడానికి ఇండియా, రుమేనియాలు ఒక అంగీకారానికి వచ్చాయి.

రెండు దేశాల మధ్య వాణిజ్యం 1975లో 60 కోట్ల రూపాయలకు, 1980 లో 100 కోట్లకు పెరుగగలదని ఉభయదేశాలు విశ్వసిస్తున్నట్లు ప్లానింగ్ కమిషన్ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో ఉభయ ప్రభుత్వాలతో కూడిన జాయింట్ కమిషన్ ఏర్పాటుచేసే విషయంలో ఒక ఒప్పందంపై విస్తృత సంతకాలు జరిగాయి.

ఈ కమిషన్ ఏర్పాటుతో రెండు దేశాల మధ్య ప్రతి విషయంలో సంబంధాలు మరింత దృఢతరం కాగలవని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, రుమేనియా ఉపప్రధాన మంత్రి మనీయామనేస్కూ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు

శాస్త్రవేత్తలకు బహుమతులు

శ్రీ సుబ్రహ్మణ్యంచే బహూకరణ

న్యూఢిల్లీ, జనవరి 15— కొత్త విషయాలు కనుగొన్నందుకు 70 బహుమతులు, దిగుమతులకు ప్రత్యామ్నాయాలు సృష్టించినందుకు 55 బహుమతులు కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు శాస్త్రవేత్తలకు అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ, దిగుమతులకు ప్రత్యామ్నాయాలు కనుగొనే కృషి కొనసాగించవలసిందిగా శాస్త్రవేత్తలకు విజ్ఞప్తిచేశారు. పెట్రోలు సంక్షోభం కారణంగా ఈ కృషి తీవ్రతరంగా కొనసాగవలసివున్నదని ఆయన అన్నారు.

ప్రతి సంవత్సరం పరిశోధనలకుగాను 200 కోట్లకు పైగా ఖర్చుపెడుతున్నారని. అయితే ప్రణాళికలో ఈ మొత్తం ఇంకా పెరగగలదని ఆయన చెప్పారు.

"డఫొడిల్-2 బెలూను"

విజయవంతంగా ప్రయోగం

భోపాల్, జనవరి 15— బెలూన్లను ఎత్తుకు తీసుకొని వెళ్ళడంలో లోగడవున్న ప్రమాదం రికార్డును అధిగమించే ఉద్దేశంతో నిన్న ఇక్కడి ప్రయోగించిన భ్రహ్మాండమైన "డఫొడిల్-2" బెలూను. 33 వేల అడుగుల ఎత్తు వరకు వెళ్ళింది.

నీలం, ఎరుపు, తెలుపు రంగు దారంతో వున్న బెలూను. దాదాపు తగిలించివున్న "రేడియో కాప్సూల్"తో ఇక్కడికి వందమైళ్ళ దూరంలో నర్మదానది ఉత్తరపు తట్టున దిగింది.

నర్మదానది తీరంలో దిగినప్పుడు రేడియో కాప్సూల్

సెంట్రల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీ

2A/3, కుందన్ మాన్షన్, అసఫ్ ఆలీ రోడ్, న్యూఢిల్లీ–110001.

కార్మిక ఉపాధి శాఖ

అభ్యర్థులు పెజుమెంటు నెం 27/73. సమీపములోని ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీలో ఎక్కడైతేనామ రిజిస్టరు చేయించుకున్నారో అక్కడ అభ్యర్థయిస్తే/ కాపీ చేయబడిన నిర్దేశిత నమూనా ఫారంలో ఈక్రింది తెలియపర్చబడిన ఉద్యోగములకు 31-1-1974 లేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలద్వారా రాని దరఖాస్తులు పరిశీలించబడవు. ప్రభుత్వోద్యోగులు ప్రొపర్ ఛానల్ ద్వారా సెంట్రల్ ఎంప్లాయ్‌మెంటుఎక్స్ఛేంజీ 2A/3. కుందన్‌మాన్షన్, అసఫ్‌అలీ రోడ్,న్యూఢిల్లీ–110001కు దరఖాస్తు చేయాలి. శ్రద్ధవిషయమై అడ్వాన్సు కాపీలుగాని ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలుగాని అనుమతించబడవు. కేంద్ర ప్రభుత్వసంస్థలచే ఇంటర్వ్యూకు పిలువబడిన షెడ్యూల్డు కులాలు/తెగల అభ్యర్థులకు నిబంధనల మేరకు ప్రయాణపు ఖర్చం చెల్లించబడును. ఈ అభ్యర్థులకు గరిష్ఠ వయో పరిమితిరూడ 5 సంవత్సరములు సడలించబడును. మాజీ సైనికోద్యోగులు వగైరాలకు నిబంధనలలో నిర్దేశించిన ప్రకారం సడలింపులుండును. ప్రతి ఉద్యోగమునకు అభ్యర్థుపెజుమెంటు నెంబరు, ఉద్యోగపు పరున నెంబరు ఉదహరిస్తూ విడివిడిగా దరఖాస్తులు పెట్టుకోవాలి. పూర్తిగా తగియుండనివారు దరఖాస్తు చేయనవసరంలేదు.

డిపార్టుమెంటు ఆఫ్ రీహాబిలిటేషన్ మానా గ్రూప్ ఆఫ్ ట్రాన్సిట్ సెంటర్స్ (ఎం. పి.)

1. అసిస్టెంటుకమాండెంట్స్-14మంది. (రెండు షెడ్యూల్డు కులములకు రెండు షెడ్యూల్డు తెగలకు)జీతము రు. 325-475. వయస్సు: 45 సంవత్సరముల వరకు. అర్హతలు: (i) డిగ్రీ లేదా సమానమైంది (ii) కేంద్ర ప్రభుత్వము లేదా రాష్ట్ర ప్రభుత్వము లేదా స్థానిక బాడీ లేదా ప్రసిద్ధి చెందిన సంస్థ క్రింద బాధ్యతగల ఉద్యోగములో ఎగ్జిక్యూటివ్ అనుభవము (ii) బెంగాలీలో పరిజ్ఞానము-కోరబడినది. హోమర్ వెల్ఫేర్ సర్వీసెస్‌లో డిప్లొమా మరియు ఇప్పుడు బంగ్లాదేశ్‌గా ఏర్పడుతున్న ప్రాంతములమండి వలసదారులు స్క్రీనింగ్‌లో పూర్వపు అనుభవము.

డిఫెన్స్ రీసెర్చి అఫ్ డెవలప్‌మెంట్ లాబొరేటరీ. హైదరాబాదు.

2. సివిలియన్ యంటి డ్రైవరు ఒకరు: (షెడ్యూల్డు తెగలకు)జీతము రు 110-180. వయస్సు:18-35 సంవత్సరముల అర్హతలు. మిడిల్ స్కూలు పాస్ సివిలియన్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలి. మరియు హెవీ వెహికల్స్ డ్రైవింగ్‌లో మూడు సంవత్సరములు అనుభవము

ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ వెహికల్స్, కలకత్తా–22

3. టెక్నికల్ సూపర్‌వైజరు,గ్రేడ్ III ఒకటి(షెడ్యూల్డు తెగలకు)జీతము. రు.175-240 వయస్సు:18-35సంవత్సరములు అర్హతలు: మెకానికల్ /ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు లెక్కలు/ఐ యస్ సి.

మినిస్టరీ ఆఫ్ డిఫెన్స్, న్యూఢిల్లీ

4. జూనియరు ట్రాన్స్‌లేటరు-ఇద్దరు: (షెడ్యూల్డు కులములకు ఒకటి. షెడ్యూల్డు తెగలకు ఒకటి). జీతము రు. 150-380 వయస్సు: 30 సంలలోపు అర్హతలు: డిగ్రీ పరీక్షలో ఇంగ్లీషు ఒక సబ్జెక్టుగా అర్థములో డిగ్రీ హిందీలో ఆనర్స్ లేదా అర్థార్థ ఇవ్వ పరీక్షలో హిందీ ఒక ఎలక్టివ్ సబ్జెక్టుగా తీసుకొనినట్లో. సమానమైన హిందీ క్వాలిఫికేషన్. కనీసం హయ్యర్ సెకండరీ పరీక్షలో హిందీ ఒక సబ్జెక్టుగా ఇంగ్లీషు మీడియంలో పరీక్షల్లో. షార్ట్ హాండ్ మరియు టైపింగ్‌లో ప్రావీణ్యత లేదా ప్రసిద్ధి చెందిన సంస్థ క్రింద బాధ్యతగల ఉద్యోగములో ఎగ్జిక్యూటివ్ అనుభవము (ii) రెండు భాషలలో పరిజ్ఞానము-కోరబడినది. హోమర్ వెల్ఫేర్ సర్వీసెస్‌లో డిప్లొమా మరియు ఇప్పుడు బంగ్లాదేశ్‌గా ఏర్పడుతున్న ప్రాంతములమండి వలసదారులు స్క్రీనింగ్‌లో పూర్వపు అనుభవము.

డిఫెన్స్ రీసెర్చి అఫ్ డెవలప్‌మెంట్ లాబొరేటరీ. హైదరాబాదు.

5. ఒక సైకోయాట్రిక్ సోషల్ వర్కర్. జీతము:రు.210-425 వయస్సు: 28 సంవత్సరముల లోపు. అర్హతలు (i) డిగ్రీ (ii) సైకియాట్రిక్ సోషల్ వర్కులో డిప్లొమా.కోరబడినది: సైకియాట్రిక్ సోషల్‌వర్కుగా ఒక సంవత్సరము అనుభవము.

జీలాజికల్ సర్వే అఫ్ ఇండియా, నాగపూర్

6. హిందీ ట్రాన్స్‌లేటరు ఒకరు జీతము రు. 210-425 వయస్సు 20-25 సంవత్సరాలు. అర్హతలు: (i) ఇంగ్లీషు లిటరేచరు ఒక సబ్జెక్టుగా కలిగి డిగ్రీ (ii) డిగ్రీ పరీక్షలో అడ్వాన్స్‌డ్ హిందీ ఒక సబ్జెక్టుగా కలిగివుండాలి లేదా హిందీలో పదానేమేన పరీక్ష పాసైవుండాలి. iii) ఇంగ్లీషు నుంచి హిందీలోనికి టెక్నికల్ ఆర్టికల్స్ (ట్రాన్స్‌లేటింగ్‌లో ప్రభుత్వ కార్యాలయము లేదా ప్రసిద్ధి చెందిన ఒక సంస్థ నుంచి రెండు సంవత్సరముల అనుభవం. కోరబడినది జీలాజీలో డిగ్రీ

వెహికల్స్ రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, మద్రాసు.

7. చీఫ్ డ్రాఫ్ట్స్‌మెన్ ఒకరు: (షెడ్యూల్డు కులములకు) జీతము: రు. 450-575. వయస్సు:18-35సంవత్సరములు అర్హతలు అయిదు సంవత్సరముల అనుభవముతో (డ్రాఫ్ట్స్‌మెన్‌షిప్‌లో డిప్లొమా/సర్టిఫికెట్, కోరబడినది: రెండు సంవత్సరముల అనుభవముతో ఇంజనీరింగ్‌లో డిగ్రీలేదా అయిదు సంవత్సరముల అనుభవముతో ఇంజనీరింగ్‌లో డిప్లొమా

డిపార్టుమెంట్ అఫ్ ఫుడ్, సదరన్ రీజియన్, మద్రాసు

8. జూనియరు క్లర్కు ఒకరు: (షెడ్యూల్డు తెగలకు సంబంధించిన ఎక్స్ సర్వీస్‌మెన్) జీతము: రు 110-180 వయస్సు: 18-25 సంవత్సరములు అర్హతలు మెట్రిక్ లేదా సమానమైనది కోరబడినది టైపింగ్ (ఇంగ్లీషు)లో పరిజ్ఞానము

డిఫెన్స్ రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, బెంగుళూరు

9. వార్డెన్ : జీతము: రు 450—575 నెస్ మరియు రివేరలో కనీసం ఒక సంవత్సరం అనుభవముతో రిటైరేషన్ మరియు ఎయిర్ కండిషనింగ్‌లో డిప్లొమా. రెండవ ఉద్యోగమునకు- కనీసం మూడు సంవత్సరాల అనుభవముతో మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా

ఫెలాజికల్ ఫిషరీస్ ప్రాజెక్టు కొచ్చిన్ 19

18. స్కిప్పర్-ఒకరు: జీతము రు: 725-900-వయస్సు 30సంవత్సరములు16 మరియు అలోపు. అర్హతలు: యం యం డి చే జారీచేయబడిన స్కిప్పర్‌గా కాంపిటెన్స్ సర్టిఫికేటు. కోరబడినది : పేటర్న్ 2 సంవత్సరముల అనుభవము

నేషనల్ సేవింగ్స్ అర్గనైజేషన్, నాగపూర్–1

19. డ్రైవరు-కం-అపరేటర్లు 40మంది: జీతము: 200.320. వయస్సు: 30 సంవత్సరములవరకు. అర్హతలు (i)ఫిజిక్స్, కెమిస్ట్రీ, లెక్కలు. ఇంగ్లీషు మరియు లాంగ్వేజీలతో మెట్రిక్యులేషన్. (ii) వాలిడ్ డ్రైవింగ్ లైసెన్సు. (iii) 3.16 యం యం. బ్రూకెర్టు హోల్డింగ్ చేయుటకు వాలిడ్ సివిలియన్ ఆపరేటరు లైసెన్సు. (iv) పెట్రోలు ఇంజన్‌తో పరిజ్ఞానము (v) టేపరికార్డింగ్ మరియు ఆల్టైడ్ ఎలక్ట్రికల్ గ్రూపు పరిజ్ఞానము (vi) ఎలక్ట్రిక్ వైరింగ్ మరియు ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో పూర్తి పరిజ్ఞానము. (vii) డ్రైవరు/ఆపరేటర్‌గా మూడు సంవత్సరముల అనుభవము మరియు జనరల్ ఇంజనీరింగ్/ఆల్టైడ్ ఆడియోవిజుయల్ అనుభవము : ఎలిచేయ ప్రదేశము : శ్రీనగర్/పరిదాబాద్/పాటియాలా/అమృతసర్/విజయవాడ/ఆగ్రా/బరేలీ/వారణాసి/గ్వాలియర్/భోపాల్/బరోడా/జామ్‌నగర్/కడప్/గ్రేటర్ బొంబాయి/అకోలా/నాసిక్/పొరంగాబాద్/పణాజీ/ఏజాయువార్/గుంటూరు/వరంగల్/మైసూరు/సికింద్రాబాద్/బెంగుళూరు/ట్రిచి/కడలూరు/తిరునల్వేలి/బరంపురం/పూర్నియా/ఢిల్లీ/అంబికాపూర్/భగల్‌పూర్ (వార్ట్ బిహార్)/రాంచీ/పిబుహార్/జోర్హాట్/అగర్తలా/కలకత్తా/అలీపూర్/సిలిగురి.

నేషనల్ అట్లాస్ అర్గనైజేషన్, కలకత్తా–19

20. సీనియర్ రీసెర్చి అసిస్టెంట్స్-4 గురు (షెడ్యూల్డు కులములకు రెండు మరియు షెడ్యూల్డు తెగలకు రెండు) జీతము: రు. 325-475. వయస్సు: 35 సంవత్సరముల లోపు అర్హతలు: జాగ్రఫీ లేదా రీసెర్చి పద్ధతులో ప్రొఫెసరుగితో ఒక ఆల్టైడ్ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ కోరబడినది: జాగ్రఫీ లేదా ఒక ఆల్టైడ్ సబ్జెక్టులో అనర్సు డిగ్రీ.

21. జూనియర్ రీసెర్చి అసిస్టెంట్ ఒకరు: (షెడ్యూల్డు కులములకు) జీతము: రు. 210-425. వయస్సు: 25 సంవత్సరములు. అర్హతలు: జాగ్రఫీ లేదా ఒక ఆల్టైడ్ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ

సెంట్రల్ లేబరు ఇన్‌స్టిట్యూట్. బొంబాయి.

22 ఒకటి జూనియర్ ఇన్‌వెస్టిగేటర్ (షెడ్యూల్డు కులములకు) జీతము: రు 210-425 వయస్సు: 18-25 సంవత్సరాలు. అర్హతలు (1) స్టాటిస్టిక్స్ ఒక సబ్జెక్టుగా డిగ్రీ లేదా సమానమైనది (ii) ఇన్‌వెస్టిగేషన్ వరకు చుట్టుపక్కు స్టడీలో మరియు సంబంధించిన సబ్జెక్టులో రెండు సంవత్సరముల అనుభవము

డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్యావరణ్ స్టడీ, ముస్సూరీ

23. స్టెనోగ్రాఫరుఒకరు: జీతము:రు 120-300 వయస్సు: 18-25 సంలలు అర్హతలు: షార్టుహాండ్/టైపింగులలో వరుసగా నిమిషమునకు 100/40 పదములు కనీస వేగముతో మెట్రిక్యులేషన్.

మినిస్టరీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్, బొంబాయి–26

24 అసిస్టెంటు రికార్డిస్టు-ఒకరు:జీతము: రు. 150-216 వయస్సు: 35 సంవత్సరములలోపు అర్హతలు (i) మెట్రిక్యులేషన్ లేక సమానమైనది (ii) సిరిం స్టూడియో లేదా ఆడియోకమ్యునికేషన్‌లో అసిస్టెంటు రికార్డిస్టుగా కనీసం మూడు సంవత్సరముల అనుభవము (N.B. రికగ్నయిజ్డ్ ఇన్‌స్టిట్యూట్ నుంచి రిప్రెజర్‌కోర్సుయొక్క సర్టిఫికెటు లేదా సౌండ్ రికార్డింగ్‌లో మూడు సంవత్సరముల డిప్లొమా కోర్సు యొక్క ఒక సంవత్సరం కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన సర్టిఫికెట్ మరియు రికార్డింగ్‌లో ఒక సంవత్సరం అనుభవముగా పరిగణించేందుకు గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూట్ నుంచి సౌండ్ ఇంజనీరింగ్ లేక సౌండ్ రికార్డింగ్ మరియు ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా లేదా గుర్తింపబడిన యూనివర్సిటీ/ ఇన్‌స్టిట్యూట్ నుంచి సమానమైనది.

ఆలిండియా సాయిల్ అండ్ లాండ్ యూజ్ సర్వే, న్యూఢిల్లీ–12

25. టైపోగ్రాఫర్లు-ఇద్దరు: (లభించినచో షెడ్యూల్డు కులములు(తెగలకు) జీతము: రు. 130 300 వయస్సు: 18-25 సంవత్సరములు. అర్హతలు. షార్టుహాండ్‌లో నిమిషమునకు 100 పదముల వేగముతో మరియు టైపింగ్‌లో నిమిషమునకు 40 పదముల వేగములో ప్రొఫెషన్సీలో మెట్రిక్యులేషన్ లేదా సమానమైనది కోరబడినది: హిందీ వర్కింగ్ నాలెడ్జి పనిచేయు ప్రదేశము- ఒకటి ఢిల్లీ కేంద్రములోను, మరొకటి నాగపూర్ కేంద్రములోను.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్. న్యూఢిల్లీ.

26. టెక్నికల్ అసిస్టెంట్ (సీడ్స్): ఒకరు: (షెడ్యూల్డ్ కులములకు) జీతము: రు. 210-425 వయస్సు: 28 సంవత్సరముల వరకు అర్హతలు: ఈ రంగంలో కనీసం ఒక సంవత్సరం అనుభవముతో బి యస్ సి (అగ్రికల్చర్) కోరబడినది: (i) బి ఎ అర్ ఐ. యొక్క యం.యస్.సి. డిగ్రీకి లీగ చేసే పోస్టు-గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ మరియు/లేదా కనీసం మూడు సంవత్సరములు సీడ్ బ్రాడక్షన్‌లో అనుభవము (ii) టెక్నికల్ రిపోర్టుల యొక్క యాబ్‌స్ట్రాక్టు తయారుచేయుటలో పూర్వపు అనుభవము (iii) సీడ్ క్లీనింగ్ మరియు సీడ్ సర్టిఫికేట్‌లో ట్రైయినింగ్.

డైరెక్టరేట్ జనరల్ అఫ్ హెల్త్ సర్వీసెస్. న్యూఢిల్లీ.

27. క్లినికల్ సైకాలజిస్టు-ఒకరు: (షెడ్యూల్డు తెగలకు) జీతము: రు. 325-650. వయస్సు: 35 సంవత్సరాలు అర్హతలు: (i) సైకాలజీలో సెకండ్ క్లాస్ మాస్టర్స్ డిగ్రీలేదా సమానమైనది (ii)క్లినికల్ సైకాలజీలో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా (iii) మెంటల్ హాస్పిటల్ చైల్డ్ గైడెన్స్ క్లినిక్ లేదా జనరల్ హాస్పిటల్ యొక్క సైక్రియాట్రిక్ డిపార్టుమెంటులో క్లినికల్ సైకాలజిస్టుగా లేదా క్లినికల్ సైకాలజీ రంగంలో టీచరు లేదా రీసెర్చి వర్కరుగా రెండు సంవత్సరముల అనుభవము. (అభ్యర్థులు ఇతర్రా మంచి అర్హతలుగల వారైనచో కమిషన్ యొక్క నిర్ణయం ప్రకారం అర్హతలో సడలింపులు చేయబడును. కోరబడినది: (i)సైకాలజీ. సోషియాలజీ. లేదా ఆంత్రోపాలజీలో పి.హెచ్.డి. (ii) రీసెర్చి అనుభవము (iii) టెస్టింగ్ మరియు కౌన్సిలింగ్ యొక్క అనుభవాన్ని టెక్నిక్‌లు బాగా తెలిసి వుండాలి. (iv) హిందీ మరియు/లేదా బెంగాలీలో పరిజ్ఞానం

సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చిఇన్‌స్టిట్యూట్, కాసర్‌గాడ్

28. రీసెర్చి అసిస్టెంట్లు: ఇద్దరు-(కెమిస్ట్రీ) (ఒకటి షెడ్యూల్డు కులములకు, ఒకటి షెడ్యూల్డు తెగలకు) జీతము రు 210-425 వయస్సు 30సంవత్సరములవరకు అర్హతలు: పోస్టుగ్రాడ్యుయేట్‌కు సమానంగా సాయిల్ సైన్సు లేదా అగ్రికల్చరల్ కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ.

సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చి స్టేషన్, పూనా–24.

29. మెకానికల్ సూపరింటెండెంట్ ఒకరు: జీతము: రు. 350-575. వయస్సు. 35 సంవత్సరముల లోపు. అర్హతలు: (i) మెకానికల్/ మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్/ ఆటో మొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా. (ii) టూల్స్ ప్లాంట్స్ రిపేరు మరియు మెయింటెనెన్సు, ఎస్టిమేటింగ్ మరియు పాలింగ్. క్వాలిటీ కంట్రోలు మరియు మెటీరియల్ కంట్రోలులో అయిదు సంవత్సరముల అనుభవము మరియు ఆయిల్/ గ్యాస్/ వర్కిలైజర్స్ ఇండస్ట్రీస్ లో ఉపయోగించే రకములయొక్క CT మరియు H T ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటు మెయింటెనెన్స్ మరియు ఇన్‌స్టాలేషన్.

లేదా

మిల్‌రైట్ సెక్షన్‌లో అయిదు సంవత్సరములు సూపర్‌వైజరీ కెపాసిటీలో వుండి వుండాలి.

(ii) క్రింద అనుభవము ఇన్‌స్టలేషన్ ఓరియంటెడ్ అయిన ఇండస్ట్రీలో వుండి వుండాలి)

మెడికల్ డైరెక్టరేట్, డిఫెన్స్ హెడ్ క్వార్టర్స్, న్యూఢిల్లీ–11

30. జూనియరు పిజియోథెరపిస్ట్: (షెడ్యూల్డు కులములు/తెగలకు కాన్పు) జీతము: రు 250-380 వయస్సు: 30సంవత్సరాలు అర్హతలు: (1) పైమ్సులో ఇండిగ్రీడియేట్ లేదా దానికి సమానమైనది. (ii)గుర్తింపబడిన పిజియోథెరపిస్ట్ స్కూలు నుండి డిప్లొమా ముఖ్యంగా పిజియోథెరపిస్టుగా రెండు సంవత్సరములు అనుభవము.

daVp 591(33)/73.

టెండరు నోటీసు

నెం. ఎగర్ 25 (1) 74 10-1-74

రోడ్డుద్వారా లేదా ఎంబదారపు ఫ్యాక్టరీ/గోడౌన్,/ రైల్‌షెడ్డునుంచి ఈదిగువ పేర్కొనబడిన జిల్లాలకు రవాణా చేయుటకు కాంట్రాక్టర్లనుండి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారి తరఫున సీనియర్ రీజినల్ మేనేజరుగారిచే సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ రవాణా 1974 ఫిబ్రవరి 7 లేక ఆ తరువాత తారీఖుల నుండి ఒక సంవత్సరం మాత్రమే చేయవలసి ఉండును.

జిల్లాలు: శ్రీకాకుళం. విశాఖపట్నం. కాకినాడ. పశ్చిమ గోదావరి. కృష్ణా చిత్తూరు. నిజామాబాద్.

ముందుగా నిర్ణయింపబడిన టెండరు దరఖాస్తులను (వేరొకనికి మార్చరాదగనివి) 15 రూ॥ ల చెల్లించి (తిరిగి చెల్లింపబడనివి) పొందవచ్చును. ఈ దరఖాస్తులు సీనియర్ రీజినల్ మేనేజర్. ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాదుకు 24-1-74న మధ్యాహ్నం 3.00 గంటలకుగాని అంతకు ముందుగాని చేరవలెను. ఈ టెండర్లు రీజనల్ ఆఫీస్. హైదరాబాద్‌వద్ద 24-1-74 సాయంత్రం 4.00గంటలకు తెరవబడును. నిర్ణయింపబడిన అవసర ధరపత్తు పెరమునకు ఏ షెడ్యూలు బాంతుసుంచిగాని సీనియర్ రీజినల్ మేనేజర్. ఎఫ్. సి. ఐ హైదరాబాద్‌వారి పేర తీసుకున్న డిమాండ్ డ్రాఫ్టును టెండరులకు జతపరచి పంపవలెను.

నిర్ణయింపబడిన ధరపత్తు పైకము చెల్లించిన డిమాండ్ డ్రాఫ్టులను జతపరచని టెండర్లు మరియు షరతులతో కూడుకున్న టెండర్లు తిరస్కరింపబడును. టెండరు ఫారములు 15-1-74 నుంచి 23-1-74 వరకు ఉదయం 10.00 గంటలనుంచి సాయంత్రం 4.00 గంటలవరకు రీజినల్ ఆఫీస్. ఎఫ్ సి.ఐ. హైదరాబాద్‌వద్ద అమ్మబడును. టెండరు తీసుకోదలచిన టెండరు దరఖాస్తుదారులు ప్రతిజిల్లాకు ఒక ప్రత్యేకమైన టెండరును దాఖలు పరచవలెను

టెండరు దరఖాస్తుదారులు తమ తమ టెండరు ఫారములను వీలైనంత త్వరగా తీసుకుని కాంట్రాక్టుయొక్క వివరము నిబంధనలను బాగా తెలుసుకొనవలసినదిగా సలహా ఇవ్వబడుతున్నారు.

(బ్రిగ్ జిఎం సమీద్).
సీనియర్ రీజినల్ మేనేజర్.

నోటిఫికేషన్

తుని మునిసిపాలిటీ ఫారం నెం. 5.

1920 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) టవున్ ప్లానింగు రూల్సు 41 అండ్ 43 క్రింద నోటిఫికేషనుకు ప్రకటన నోటీసు.

1 తుని మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డు నందు ఈ క్రింద ఉదహరించిన నోటిఫికేషను ది. 30-11-73 తేదీన ప్రదర్శింపబడినది

అపెండిక్సు నోటిఫికేషను

తుని మునిసిపాలిటీ 4 వ ఫారం

1920 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) టవున్ ప్లానింగు చట్టము లోని 12 వ సెక్షను మరియు ఆంధ్రప్రదేశ్ టవున్ ప్లానింగు రూల్సు 38 (ఎ) క్రింద 1 వ నోటిఫికేషను :—

1920 సంవత్సరం (ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర ప్రాంతం టవున్ ప్లానింగు చట్టము లోని అధికారము వినియోగించుకొని తుని మున్సిపల్ కౌన్సిలు వారు ది.27-11-73 తీర్మానం నెం. 238 ప్రకారంపై చట్టములోని 12 వ సెక్షను ఈ క్రింది నోటిఫికేషను ప్రచురించబడినది.

తుని మునిసిపల్ కౌన్సిలువారు 1920 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) చట్టములోని 9 (1) వ సెక్షను క్రింద ఈ క్రింది ఉదహరించిన షెడ్యూల్సులోని తుని టవున్ భూములను శ్రీ రాజారావత్సలాయ వెంకటకృష్ణరావు ఎహద్దరి డిస్ట్రిక్ట్ టవున్ ప్లానింగు స్కీము చేయటో స్కీమును తయారుచేయుటకు స్కీము కొంతమేకు పంపుట కున్నూ ది 31-3-75 వరకు ప్లాము గవర్నమెంటు వారిని కోరుటకున్నూ నిర్ణయించి యున్నారు.

షెడ్యూల్సు

ఉత్తరం :- తుని వీరవరం విలేజీలోని ఆర్. -ఎ. నెం 214 యొక్క దక్షిణ బౌండరీ పరిహద్దు మరియు 216/3 22 ల ఉత్తర బౌండరీ.

తూర్పు :- ఆర్. ఎస్. నెం. 222 మరియు 223 ల యొక్క తూర్పు బౌండరీ.

దక్షిణం :- తుని (వీరవరం విలేజ్)లోని ఎ యస్. నెం. 223 మరియు మునిసిపాలిటీలో చేర్చబడ్డ ఎస్ అన్నవరంలోని ఆర్. ఎస్. నెం. 301 ల యొక్క దక్షిణ బౌండరీ.

పడమర :- తుని (వీరవరం విలేజ్) లోని ఆర్. ఎస్. నెం. 216/3 215 మరియు పై ఆర్. ఎస్. నెం. 301 ల యొక్క పడమర పరిహద్దు బౌండరీ.

ఈ మధ్యనవున్న భూమి 45 యకరములు 33 సెంట్లు.

2. ఈ స్కీములో జేర్చిన భూములను చూపుటకు సరలు ఆఫీసు ఎదిచేయు కాలములో ఎనఫీ చేసుకొనుటకు మునిసిపల్ ఆఫీసులో ఉంచడమైనది

(II) 1920 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) టవున్ ప్లానింగు చట్టములోని 17 వ సెక్షను క్రింద యే వ్యక్తి కూడా మునిసిపల్ కౌన్సిలుకుగాని, కార్యనిర్వాహకాధికారి గాని దరఖాస్తు పెట్టుకొని అనుమతి పొందకుండా ఈ పథకములో చేరిన స్థలములో ఎట్టి కట్టడములుగాని ఇతర పనుల నిర్మాణము చేపట్టుటగాని, ఒక కంట్రాక్టును కుదుర్చుకొనుటగాని, ఒక కాంట్రాక్టు నిర్వహించుటకాని చేయరాదు.

(III) 1920 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) టవున్ ప్లానింగు చట్టములోని 23 వ సెక్షను క్రింద టవున్ ప్లానింగు పథకము రూపొందించినవుడు ఏ ఆస్తి విలువ అయినా పెరిగినచో లేక పెరిగే మాదనలున్నప్పుడు మున్సిపల్ కౌన్సిలు ఆస్తి కొంతదారుమండి ఆ సంవత్సరములకు వార్షిక బెటర్‌మెంటు కంట్రిబ్యూషను పథకములో నిర్ణయించిన క్రమబద్ధమైన రేటు ప్రకారం రాబట్టుకొనవచ్చును (సెక్షను A క్రింద పథకాన్ని ప్రభుత్వము మంజూరు చేస్తూ ఒక ప్రకటన చేసిన తర్వాత) మరియు సెక్షన్ 25 లోని సబ్ సెక్షన్ (1) క్రింద అటువంటి బెటర్‌మెంటు కంట్రిబ్యూషను ప్రభుత్వమునకు చెల్లింపవలసిన భూమికున్ను బకాయి ఎమైనా ఉన్నట్లయిన అది ముందుగా చెల్లించిన తర్వాతనే ఆస్తిపై బెటర్‌మెంటు కంట్రిబ్యూషను మరియు ఇతర బాకీలు వర్తిస్తాయి. ఇది పంచవర్షమునకు నిర్ణయించిన మొత్తములో సగ భాగము చొప్పున 2 అర్థ సంవత్సర వాయిదాలలో చెల్లింపవలెను.

(IV) ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) టవున్ ప్లానింగు నిబంధనలో 66 వ రూలుక్రింద 1 వ సెక్షను 10 లేక 12 క్రింద నోటిఫికేషను ప్రకటించిన తర్వాత నోటిఫికేషనులో చేర్చబడిన స్థలములకు పథకంలోకి వచ్చిన ఏ ఆవరణలోగాని బెటర్‌మెంటు కంట్రిబ్యూషను ప్రధానముగా చెల్లింపవలసిన వ్యక్తికి ఆ ఆవరణపై హక్కు బదిలీ చేయబడినప్పుడు హక్కును బదిలీచేసినవ్యక్తి మరియు ఎవరిపేర బదిలీచేయబడినదో ఆ వ్యక్తి హక్కు బదిలీపత్రము రూపొందించిన తర్వాత లేక దాని రిజిస్ట్రేషను జరిగిన తర్వాత మూడు నెలలోగా ఆ బదిలీని గురించి మున్సిపల్ కార్యనిర్వాహకాధికారికి నోటీసు రూపమున తెలియచేయవలెను

(2) సెక్షను 10 లేక 12 క్రింద నోటిఫికేషను ప్రకటించిన తర్వాత నోటిఫికేషనులో చేర్చబడిన స్థలములకు సంబంధించిన ఏ ఆవరణ సొంతదారుడైన మరణించిన యెడల అతని వారసులుగాని ఇతరత్రాగాని ఈ హక్కు ఎవరిపేర బదిలీకావలసి యున్నదో ఆ వ్యక్తి బదిలీని గురించి ఆసక్తి హక్కుదారు మరణించిన సంగతిలోగా మునిసిపల్ కార్యనిర్వాహకాధికారికి వ్రాతమూలకంగా నోటీసు ఇవ్వవలయును.

(3) ఈ రూలుక్రింద నోటీసు యివ్వవలసినప్పుడు ఆ నోటీసు మున్సిపల్ కార్యనిర్వాహకాధికారి ఆదేశించిన విధముగా ఉండవలెను. మరియు హక్కును ఎవరిపేరనైతే బదిలీ కావలసియున్నదో అతనుగాని లేక అసలు హక్కుదారుగాని, వారి వారి హక్కు బదలాయింపుపరుదుఅవునరచే పత్రాలేవైనా మున్సిపల్ కార్యనిర్వాహకాధికారిముందు అవసరమైన మేరకు దాఖలు చేసుకొనవలెను.

(4) పైన పేర్కొనిన విధముగా మున్సిపల్ కార్యనిర్వాహకాధికారికి హక్కు బదిలీచేసే వ్యక్తి యిట్టి నోటీసులు ఇవ్వక నిర్లక్ష్యముచేసినయెడల సదరు ఆ నిర్లక్ష్యము వలితముగా కలిగిన నష్టములకు ఇతరత్రా వాటికోసాలు ఈ నోటీసు ఇచ్చే అంత వరకు కాని లేక మున్సిపల్ రికార్డులలో బదిలీ రికార్డుఅగువరకు కాని హక్కుబదిలీ చేసిన ఆవరణపై పదింపుచేసిన బెటర్‌మెంటు కంట్రిబ్యూషను చెల్లింపవలసియుండును. అయితే రూలులో ఏ అంశమునుగూర్చి (ఎ) పైన చెప్పిన బెటర్‌మెంటు కంట్రిబ్యూషను చెల్లింపు విషయంలో హక్కు బదిలీదారు (ట్రాన్సఫరీ) బాధ్యతకుగాని లేక (బి) సెక్షను 25 లో సబ్‌సెక్షను (1) క్రింద కొన్నిటికు గల ప్రాధాన్యతకు (ప్రయర్ క్లయిమ్స్‌కు) గాని హాని ఉండదు.

(సం) N. M. అహ్మద్
కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు
తుని మునిసిపాలిటీ

మునిసిపల్ ఆఫీసు
తుని

జీవితభీమా సంస్థలో పారిశ్రామిక అశాంతి

మీరు తెలుసుకోవలసిన నిజాలు

జీవిత భీమా సంస్థ ఉద్యోగులకు ఒక విన్నపము

లక్షలాది పేదలు చదివేవారు. ఆకాశవాణి శ్రోతలు గత రెండు నెలలుగా జీవిత భీమా సంస్థలో 3 వ క్లాసు, 4 వ క్లాసు ఉద్యోగులు ఎక్కువ జీతాలకొరకు జరిపే ఆందోళనను గురించి విని చాలా ఆశ్చర్యపడి ఉండవచ్చును.

మొదట ఇది చూద్దాము. మేనేజ్‌మెంట్‌వారు వివరాలను స్నేహపూర్వకముగా పరిష్కరించుటకు ఎంతో విముఖులుగా చేస్తున్నా, ప్రయత్నాల మార్గము ఈ ఆశాంతికి న్యాయం అంటూ ఉంది: మరియు రెండవది 28. డిసెంబరు 1973న అవసరముగా సంవత్సరానికి 6 కోట్ల రూపాయల వ్యయాన్ని కలుగచేసే అవరి మార్పు చేయబడింది ఈ రెండు విషయాలు (i) జీవిత భీమా సంస్థ యొక్క ఇవ్వగల సామర్థ్యం (ii)అయిత ఉ

శ్రీకాశవాణి

గురువారం జనవరి 17

విజయవాడ

ఉ॥ 8 0 కాకా వెంకటసుబ్బారావు వాదవ్వరం మ 1 0 ఎన్ ఎవి ఆచార్యాథార్యులు సా॥ 6 30 పెరటితోటలు స్త్రీల పాత్ర (సంగీతం 7 1) వ్యవసాయ శిక్షణ కార్యక్రమం చెరకు వంట 8 15 ఆర్ వి రావు రావు ఆంగ్ల సంగీతం

హైదరాబాద్—ఎ

మా॥ 1 10 చిత్రమాల 1 30 టి ఆర్ సుబ్రహ్మణ్యం సా॥ 5 0 కె వి యస్ లక్ష్మి ఏ సుబ్బారావు హృదయంగం 6 0 ఆరోగ్యమే మహాభాగ్యం రూపకం 7 1) సంగీత తోటలో ఈ నెలలో పాలం పసలు: సంగీతం. 8.00 కి॥ం చెలికే సంగీతం: వ్యాపకంగా ప్రసంగం: కె శ్రీ అజయ శర్మ. 8-30 స్త్రీలకు ఆర్థిక స్వాతంత్ర్యం అవసరమా? చర్చ 8.45 ఆర్. హనుమంతరావు. వి. సరోజిని. చిత్రరంజన్.

మద్రాస్ — ఎ

ఉ॥ 6-35 చిట్టిబాబు వీణ. 7-25 కె వీరమణి. ఆర్ వసంత. 7.45 టి.చొయ్యి వి. దొరై స్వామి అయ్యంగార్: వయొలిన్. వీణ. 8-04 చిత్రగానం. మా॥ 12-04 ఆర్. శ్రీనివాసన్: గాత్రం. 12-50 టి ఆర్. బాలసుబ్రహ్మణ్యం. టి వి. రత్నం. 3-04 ఆర్. సుబ్బారావు. వా॥ 5-04 ఎన్. రాధాకృష్ణ నాయుడు: కారినెట్. 10-30 ఇం క్కడి బ్రదర్స్. పళని వి. లక్ష్మీనరసింహన్: నాదస్వరం.

తెలుగు చలనచిత్ర చరిత్రలో

సంసారం – సాగరం

ప్రయోగాత్మకం!
ప్రయోజనాత్మకం !! అంటున్నాడు.
ఏమిటా ప్రయోగం?
ఏమిటా ప్రయోజనం??

వ్యాపారరూపములో ఫిల్మ్ కల్చరల్ అసోసియేషన్. కుమార్ బిల్డింగ్స్. కన్నవారితోట. గుంటూరు-4 కు ఫిబ్రవరి 10 వ తేదీలోపు వ్రాయండి.
ఉత్తమ వ్యాసరచనలకు బహుమతులు ఇవ్వబడును.

డా॥ రాయ్
గుప్త రోగముల నివారణ నిపుణులు.

ఆనందము లేనిదే జీవితము లేదు

జీవితానందము అనుభవించలేనివారు మా మొక్క 23 సంవత్సరముల అనుభవముతో తయారు చేసిన మందులను వాడి జీవిత సంపూర్ణ ఆనందము అనుభవించండి. నరముల బలహీనత అమెరికన్ మిషనరీలద్వారా బాగుచేయబడును.

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగరం—విజయవాడ-3. ఫోన్: 74658

సంప్రదించు వేళలు: ఉ॥ 8-00నుండి రాత్రి 9-30వరకు
[ఆదివారం కూడా ఆస్పత్రి పనిచేయును]

వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్థ్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్.వి. రాజన్ గారు (ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, నవామేహం, ఆస్థ్మా, దగ్గు, రొమ్ముకాసం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించే వేళలు: ఉ॥ 8 నుండి 12. సా॥ 2 నుండి 4 వరకు.
సంప్రదింపునకు ఫీజు రు. 3-00.

ప్రతి నెల	బసచేసే ప్రదేశము
16	కడప—హోటల్ ద్వారక. కలెక్టరాఫీసు ఎదురుగా.
17&18	హైదరాబాద్—తాజ్‌మహల్ హోటల్. అబిడ్ రోడ్
19	వరంగల్—హోటల్ సబ్బాస్. స్టేషన్ రోడ్.
20	భువనగిరి—కోమలమహల్ లాడ్జి (మైసూర్ కేఫ్) బస్‌స్టాండ్ దగ్గర
21	రాజమండ్రి—శాంతి నివాస్. మెయిన్ రోడ్.
22	తాడేపల్లిగూడెం—శాంతి నివాస్. రైల్వేస్టేషన్ ఎదురుగా
23	విజయవాడ—మోడరన్ కేఫ్. సాహెబ్‌రంగం సెంటర్.
24	గుంటూరు—ఉడిపి శ్రీ కృష్ణభవన్. స్టేషన్ రోడ్.
25	చిలకలూరిపేట— ఉడిపి లాడ్జి. ఆంధ్రా బ్యాంకు ఎదుట.
26	ఒంగోలు—హోటల్ అభిలాష్. మెయిన్ రోడ్.
27	నెల్లూరు—శ్రీ కోమల లాడ్జి. జె. టి. పీటి.
28	తిరుపతి—హోటల్ భీమాస్. రైల్వే స్టేషన్ దగ్గర.
29	చిత్తూరు—ఎం. ఎస్. ఆర్. లాడ్జి. హై రోడ్.

KARTHIKEYA VAIDYASALAI,
PALAINI-624601, Tamil Nadu

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
(అటవీ శాఖ)
సామిల్లు డివిజన్, రాజమండ్రి

కలప వేలము పాట

టేకు మరియు ఇతర మారుజాతి రకములు.

స్థలము: గవర్నమెంటు టింబర్ డిపో రాజమండ్రి.

తేదీ, కాలము: 18-1-1974. గం. 10లు

పరిమాణము: సుమారు 900 ఘ॥ మీ॥ లాట్లు వారీగా.

ఇతర వివరములు జిల్లా పారెస్టు ఆఫీసరు. సామిల్లు డివిజన్. రాజమండ్రి-2 నుండి పొందవచ్చును.

(సం) కె. సుబ్బారావు,
జిల్లా అటవీ అధికారి.
సామిల్లు డివిజన్.
రాజమండ్రి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశు సంవర్ధక శాఖ

తక్కువ వ్యవధి వేలము నోటీసు

కృష్ణా జిల్లా. గన్నవరము తాలూకా గన్నవరము నెమలు బ్యాంకు లెవు సాకు ఆఫీసరుగారి ఆవరణములో 21-1-1974వ తేదీ సాయంత్రము 4-00 గం॥లకు ఈ దిగువ నుదహరించిన కోడె దూడలు గన్నవరము నెమలు బ్యాంకు ఆవరణలో, బహిరంగముగా వేలము వేయబడును.

1) తర్పాల్ కర్. ఒంగోలు కోడె దూడలు-3. (వయస్సు 3 సం॥రములు)

ఆఫీసు పనిచేయు కాలములో. పైన తెల్పిన పశువులను గన్నవరము నెమలు బ్యాంకు అవరణలో తనిఖీచేసి కొనవచ్చును. ఇంకా వివరములకు ఆఫీసు వేళలలో ఆఫీసు నందు తెలిసికొనవచ్చును.

సి. శివరామకృష్ణయ్య
లైవ్‌స్టాకు ఆఫీసరు.
నెమలు బ్యాంకు. గన్నవరము. కృష్ణాజిల్లా

సంక్రాంతి శుభాకాంక్షలతో

హోటల్ మనోరమ

విజయవాడ–2.

నేటి నుండి **ప్రీతమ్** కాఫీ సెక్షన్ ప్రారంభించబడినది

మేనేజ్‌మెంట్.

నిర్యాణం

స్వర్గీయ మాగంటి రామచంద్రరావుగారి జ్యేష్ఠ పుత్రుడు సుబ్బారావు మమ్ములను, బంధుమిత్రులను, దుఃఖసాగరమున ముంచి 10-1-1974 రాత్రి 12-10లకు తన 37 సంవత్సరమున హఠాన్మరణము పొందినారు. పెద్దకర్మ ది 20-1-1974 తేదీన స్వగ్రామమయిన దెల్లంపల్లిలో జరుపబడును.

తల్లి: మాగంటి కమలజగన్మోహిని. భార్య: ఉషాదేవి
మామ: పిన్నమనేని సత్యనారాయణ, పినతండ్రి: మాగంటి కృష్ణారావు. సోదరులు: కృష్ణప్రసాద్. జయరావు, రాఘవేంద్రరావు సురేష్, జగదీష్, రమేష్, సోదరీలు: సుశీల, స్వర్ణ. కుమార: రామచంద్రరావు కుమార్తెలు: శాంతిశ్రీ, సులక్షణ, సత్యశ్రీ

కె.బి.ఫోమ్స్(ప్రై)లిమిటెడ్

12, బోర్‌బాంక్ రోడ్డు బెన్‌సన్‌టౌను, బెంగుళూరు-560046

వారి

సంక్రాంతి శుభాకాంక్షలు

myfoam

(పోలియూరితేన్)

షీట్సు మేట్రిసెస్, పిలోస్, కుషన్స్, కార్‌సీట్సు, బోల్‌స్టర్స్ వగైరా ఉత్పత్తిదారులు

ఆంధ్రప్రదేశ్‌కు పంపిణీదారులు
(రాయలసీమ మినహా)

మెస్సర్స్ ఆనంద్ ఎంటర్‌ప్రైజెస్

హెడ్ ఆఫీసు

12-11-68 రాజారంగాయప్పారావు స్ట్రీట్
విజయవాడ-520001 ఫోన్ 72169

బ్రాంచి కార్యాలయం

ఘోషామహల్ బరదారి హైదరాబాద్-1

శ్రీవిరత్ ప్రొడక్షన్స్ వారి

ఏల్లెటూరి చిన్నోడు

నిర్మాత-దర్శకుడు: బి.విఠలాచార్య కో-డైరెక్టర్: యస్.డి.లాల్
సంగీతం: కె.వి.మహదేవన్ కెమెరా: యస్.యస్.లాల్

ఆంధ్రబిజియోకంబైన్స్ వైజాగ్ శ్రీతారకరామఫిలింస్ సైదాపేట నటేశ్ పిలింఎక్స్ఛేంజ్ కీర్తిఫిల్మ్స్ వీడియోబులరాంపిక్చర్స్

VIJAYA



సంగీత వాద్యపరికరాలెన్నో, వాటి ధ్వని నాదాలన్ని. ఆ నాదాల ఉత్కృష్టత, వాటిని పలికించే సంగీత వాద్య విద్వాంసుల సామర్థ్యం పైన ఆధారపడి ఉంటుంది. అయితే, వాటన్నింటి వెనకా ఉన్న మూల సూత్రం మాట ఏమిటి? ఆ సూత్రం వొక్కటే వాద్య పరికరాల వాయు తరంగాలే ఆ సూత్రం.

సూత్రం ఒక్కటే నాదాలనేకం

మార్గదర్శి ఆంధ్ర ప్రదేశ్‌లో అగ్రగామిగా ఉన్న చిట్‌ఫండ్ సంస్థ. అనుకోగానే డబ్బు సేకరించేందుకు ఉన్న అవకాశాలతో పాటు ఎంతో లాభసాటిగా ఉండే అనేక పొదుపు పథకాలు నిర్వహిస్తున్నది వాటిని మీరు ఎంత బాగా వినియోగించుకోగలరనేది, మీ మీదా డబ్బు పైన మీకున్న దృక్పథం మీదా ఆధారపడి ఉంటుంది. అయితే, మార్గదర్శిలో ఇమిడి ఉన్న సూత్రం కూడా ఒకటే

"అందరికొర కొక్కరు-ఒక్కరికి రకందరు" ఈ సూత్రాన్ని కార్యరూపంలో పెట్టడమంటే ఒక ఆర్థిక జంత్ర సమ్మేళనం లాంటి దాన్ని నిర్వహించడం అన్నమాట దీనికి కావలసింది వ్యాపార దక్షత నిర్వహణ సామర్థ్యం, అత్యుత్తమమైన సాంఘిక నీతి నియమ సూత్రాలకు కట్టుబడి ఉండడం బాధ్యత, విపులమైన పద్ధతిలో విశ్వాసం ప్రగాఢం చేసుకోవడం. అవే మార్గదర్శికి శిఖరాలసదృశ మూలసూత్రాలు

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు అబిడ్ సెంటర్ హైదరాబాద్
బ్రాంచీలు హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్ విజయవాడ గుంటూరు కర్నూలు నెల్లూరు రాజమండ్రి తణుకు ఎలూరు

కొత్త చిట్టీలు

50000 రు 1000 నెలకి 50 నెలలు
20000 రు 400 నెల 50 నెలలు ■ 5000 రు 100 నెలకి 50 నెలలు
10000 రు 200 నెలకి 50 నెలలు ■ 2500 రు 100 నెలకి 25 నెలలు
000 రు 200 నెలకి 25 నెలలు ■ 2500 రు 50 నెలకి 50 నెలలు

ఐక్యమత్యమే మహాబలం

ఏకీభావముతో సంప్రదించి అంగీకరించిన అది అక్కడే అప్పుడే సాధ్యమేనను తలంపు నీ మనస్సు తెప్పుడైనా తట్టిందా...?
ఉచిత ప్రతులకు పిబి. 1588
సికింద్రాబాద్-500003

Printed and Published by
K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor :
Narla Venkateswara Rao

విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.

45* పైసలకు 10

CH/S 91 1 5

వి ఎస్ టి తయారీ

*సిఫారసు చేయబడిన అధికతమ చిల్లర ధర (స్థానిక పన్నుల అనుసరించి)